గుంటూరు వార్త

## గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా సాయికాంత్ వర్మ

**గుంటూరు, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా సి.ఎం. సాయికాంత్ వర్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. సాయికాంత్



వర్మ 2015 బ్యాచ్‌కు చెందిన ఐ ఏ ఎస్ అధికారి. ఇప్పటి వరకు ఆయన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించారు. గతంలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ,వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సేవలందించారు. సాయికాంత్ ఐఐటీ మద్రాస్ నుండి కంప్యూటర్ సైన్స్‌లో పట్టభద్రులయ్యారు. ఐఏఎస్ అధికారి కాకముందు ఆయన ప్రముఖ టెక్ కంపెనీలైన గూగుల్, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేశారు. సాయికాంత్ తన మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో నిర్వహించే యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో 18వ ర్యాంకు సాధించడం గమనార్హం. ఇప్పటి వరకు గుంటూరు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన తమీమ్ అన్సారియా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ గా బదిలీ అయ్యారు.

## తెనాలిలో జాతీయస్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు ప్రారంభం

**తెనాలి టౌన్, మార్చి29, (ప్రభాతవార్త):** ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన ఆదివారం తెనాలి పట్టణంలోని వ్యవసాయ





మార్కెట్ యార్డులో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ఎడ్ల జతలతో రైతులు హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలను ఏప్రియల్ నాలుగవ తేదీ వరకు కొనసాగును ఉన్నాయని ఈ పోటీలను రైతులు పశుపోషకులు తిలకించేందుకు కోర్టుకు రెండు వైపులా 600 అడుగుల మేర గ్యాలరీ నిర్మించి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రదర్శనలో రెండు పళ్ళ విభాగం నాలుగు పళ్ళ విభాగం 6 పళ్ళు కేటగిరి సబ్ జూనియర్ సీనియర్ కేటగిరీలు అదేవిధంగా ఒంగోలు జాతి ఆవుపాల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తూ ఒక్కో విభాగంలో 9 నుండి 11 వరకు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ పోటీల ఏర్పాట్లు పర్యవేక్షించుటకు పలు కమిటీలను ఏర్పాటు చేశారు న్యాయ నిర్ణేతలుగా పశు వైద్యులను నియమించారు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కొనసాగే ఈ ప్రదర్శనలను తిలకించేందుకు లైట్లు ఏర్పాటు చేసి విచ్చేసిన రైతు సోదరులకు ప్రత్యేక వసతి విశాలమైన చలువ పందులు నిర్మించారు.

## స్వర్గీయ చదలవాడ ఉమేష్ చంద్రకు మంత్రి నాదెండ్ల నివాళి

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి29,(ప్రభాతవార్త):** దివంగత ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి సందర్భంగా పట్టణంలోని చెంచుపేటలో గల ఆయన విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావం కలిగి తన ప్రాణాలను పోగొట్టుకున్న ఉమేష్ చంద్ర జీవితం యువతరానికి ఆదర్శమని ఆయన ధైర్య సాహసాలు అజరామరమని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత చదలవాడ ఉమేష్ చంద్ర కుటుంబ సభ్యులు మరియు ఆయన భార్య శ్రీమతి చదలవాడ నాగరాణి (ఐఏఎస్) పలువురు పట్టణ ప్రముఖులు స్థానిక నాయకులు హాజరై నివాళులర్పించారు.



## తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం దివంగత ఎన్టీరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ సారధి నారా చంద్రబాబునాయుడు తెలుగువారి ఘనకీర్తి చాటుతున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఎంసిఎ హాలులో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఎన్టీరామారావు చరిత్రలో పేదల ఆశాజ్యోతిగా నిలవడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంపూర్ణంగా పేదరికాన్ని నిర్మూలించాలనే ధృడ సంకల్పంతో విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రజల అదృష్టమన్నారు. అప్పట్లో ఎన్టీరామారావు మహిళలకు సమానహక్కులు కల్పిస్తే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలను సాధికారులుగా మార్చుతున్నారని చెప్పారు. 2004 సంవత్సరం తర్వాత చంద్రబాబు చేసిన అభివృద్ధిని అనంతరం అధికారం చేపట్టిన ముఖ్యమంత్రులు కొనసాగించిన కారణంగా హైద్రాబాద్ అంతర్జాతీయ నగరంగా మారిందని అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. 2019 సంవత్సరంలో అబద్ధాలతో అధికారం చేపట్టిన వైఎస్ జగన్మోహనరెడ్డి తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధిపై గొడ్డలివేటు వేశారని



విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి కొనసాగించిన అరాచకాలు, అక్రమాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 30 ఏళ్ళపాటు వెనక్కువెళ్ళిందని ఆయన గుర్తు చేశారు. వాస్తవాలను గమనించిన రాష్ట్ర ప్రజలు 2024 సంవత్సరంలో అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం విశేషమన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చుతున్నదని చెప్పారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రాష్ట్రంలో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు రావడం శుభపరిణామమని అనగాని సత్యప్రసాద్ వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 6 లక్షల 30 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెదేపా కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. రేపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అనగాని సత్యప్రసాద్ అభిప్రాయపడ్డారు. బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నదన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు సేవలు చిరస్మరణీయమన్నారు. 44 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకోవడం విశేషమన్నారు. భవిష్యత్‌లో ఏ ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ పసుపు జెండా రెపరెపలాడాలన్నారు. ఎన్టీరామారావు పాలనలో కిలో రెండు రూపాయల బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు, తహశీల్దార్ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చి ప్రజల వద్దకే పరిపాలన తెచ్చారని తెన్నేటి కృష్ణప్రసాద్ వెల్లడించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమానికి శ్రీకారం చుట్టిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావువే దక్కుతుంద న్నారు. రేపల్లె నియోజకవర్గాన్ని అందరూ కలసికట్టుగా అభివృద్ధి చేయాలని రోల్‌మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకుపోవాలని ఆయన సూచించారు. అనంతరం పార్టీ కోసం కష్టపడిన 44 మంది సీనియర్ కార్యకర్తలను శాలువాలతో సత్కరించి ఎన్టీరామారావు 100 రూపాయల స్మారక నాణెంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, జి.శ్రీనివాసరావు, జి.వి.నాగేశ్వరరావు, పంతాని మురళీధరరావు, మోపిదేవి రాజీవ్, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, నర్రా వెంకటసుబ్బయ్య, ప్రసాదం వాసుదేవ, మేకా రామకృష్ణ, ఎన్.ప్రసాద్, మేకాపూర్ణచ ంద్రరావు, గుర్రం మురహరిరావు, కొండపల్లి వెంకటేశ్వరరావు, దాసరి అమరనాథ్, ఎం.హరనాథ్, పి.గౌరీ రామకుమారి, రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తొలుత రేపల్లె పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు.

## గుంటూరు పశ్చిమలో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుంటూరు, మార్చి29, ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే గారు పార్టీ



జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిపక్ష సమయంలో పార్టీకి విశేష సేవలందించిన నేతలను సత్కరించి వారి కృషిని అభినందించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మార్చి 29 తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక రోజు అని, తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకుని 45వ వసంతంలోకి అడుగుపెడుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అనే మహోన్నత సిద్ధాంతంతో నందమూరి తారక రామారావు పార్టీని



స్థాపించారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నారా చంద్రబాబు నాయుడు గారికి, పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్న నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ కార్యకర్తల అంకితభావం వల్లే టీడీపీ అజరామరంగా కొనసాగుతోందని, ప్రజా సేవే పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త గుండె చప్పుడుగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.

## గుంటూరు తూర్పులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుంటూరు, మార్చి 29, ప్రభాతవార్త :** తెలుగువారి గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ



చైర్మన్ నసీర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. తొలుత సీతానగర్ మెయిన్ రోడ్డు లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. గడ్డిపాడులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాత గుంటూరు వినోభా నగర్ మెయిన్ రోడ్డు లో వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పసుపు జెండానే



ఊపిరిగా బతుకుతున్న సీనియర్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల కాలంలోనే సూపర్ సిక్స్, ఉచిత గ్యాస్, తల్లికి వందనం ఇలా చెప్పింది చెప్పినట్లు చేసి చూపించామని అన్నారు. అమరావతి రాజధాని అజరామరమని, గొప్ప కట్టడాలు నిర్మిస్తున్నారని తెలిపారు. అన్ని ప్రాంతాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేస్తుర్నని, వీటిని ప్రతి గడపలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియాను ఆయుధంగా మలుచుకుని పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీలో నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్కరి భవిష్యత్తు బాగుంటుందని, టీడీపీ వెన్నంటి నిలిస్తే మన బిడ్డల భవిత బంగారుమయంగా మారుతుందని పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ పేదలకు కూడు, గూడు అందించిందని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చి ప్రపంచ పటంలో నిలబెట్టారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఇప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు యువకుడిలా కష్టపడుతున్నారని, ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేసి గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, టీడీపీ తెలుగు యువత నాయకులు అబ్బూరి మల్లి, మాజీ గ్రంథాలయ చైర్మన్ దాసరి రాజామాస్టర్, మాజీ కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైద్ధాంతిక పునాది బలోపేతం దిశగా భాజపా శిక్షణ శిబిరం

### అంత్యోదయ లక్ష్యంతో కార్యవిస్తరణకు భాజపా పిలుపు

**మంగళగిరి, మార్చి 29, ప్రభాతవార్త :** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026 కార్యక్రమం ఆదివారం మంగళగిరిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. శనివారం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరంలో తొలి రెండు కాలాంశాలు పూర్తికాగా, ఆదివారం సైద్ధాంతిక పునాది" అనే మూడవ కాలాంశం నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ సిద్ధాంతాలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. బీజేపీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ" ద్వారా సమాజంలోని చివరి వ్యక్తికి సేవలు చేరేలా "సర్వవ్యాప్తి, సర్వస్పర్శి" లక్ష్యంతో పార్టీ విస్తరణ జరగాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలు, బాధ్యతలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ, జాతీయ టొబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్, జిల్లా కార్యదర్శి పంచుమర్తి



ప్రసాద్, కోస్తాంధ్ర ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ తులిమిల్లి రామకృష్ణ, ఎస్సీ మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ మేకల లక్ష్మణ్, ఓబీసీ మోర్చా మీడియా కన్వీనర్ కోవెలకారు రాకేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి భాను కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌గా తమీమ్ అన్సారియా

- తమీమ్ అన్సారియా నియామకం పట్ల విద్యావేత్తల హర్షం
- విద్యారంగం ప్రక్షాళనకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని కితాబు
- పాఠశాల విద్య బలోపేతానికి అన్సారియా కృషి చేస్తారని ఆశాభావం

**గుంటూరు మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఏ. తమీమ్ అన్సారియా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. కమీషనర్‌గా అన్సారియా నియామకం విద్యా రంగంలో సమూల మార్పునకు దోహదపడు తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమయోచిత నిర్ణయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యపై అపారమైన అభిరుచి కలిగిన అన్సారియా గుంటూరు జిల్లాలో పదో తరగతి చదివే పిల్లల పై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులకు సాయంత్రం పూట పౌష్టికాహారం , నిత్యం పాఠశాలలు సందర్శించి పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేశారు. గుంటూరు జిల్లాలో పదో తరగతి చదివే ఏ విద్యార్థిని అడిగిన తమకు జిల్లా కలెక్టర్ స్ఫూర్తినిచ్చారని చెప్పేవారు. ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు చొరవ చూపడం, విద్యారంగంలో సమన్వయం సాధించడం ఆమె ప్రత్యేకత. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రాథమిక దశ నుంచే నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకున్నారు. విద్యారంగంలో ఉన్న సవాళ్లను ఎదుర్కొంటూ, ఉపాధ్యాయ సంఘాలు, అధికారులతో సమన్వయం కల్పించే దూరదృష్టి ఆమెకు ఉందని విద్యావేత్తలు విశ్వసిస్తున్నారు. పాఠశాల విద్యా కమీషనర్ గా తమీమ్ అన్సారియా నియామకం ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**గుంటూరు జిల్లా పై చెరగని ముద్ర..**

మానవీయకోణంలో ఆలోచించి పనిచేయండని కలెక్టర్లను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతుంటారు. ఇదే పంథాను గుంటూరు జిల్లా కలెక్టర్ గా తమీమ్ అన్సారియా ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేసిన ఆమె పాలన అనతికాలంలోనే గుంటూరు జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసింది. అప్పట్లో తురకపాలెం మరణాలు , గుంటూరు నగరంలో డయేరియా, అనపర్రు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల అస్వస్థత ఘటనల పై కలెక్టర్ గా అన్సారియా స్పందించిన తీరు హర్షణీయం. నిత్యం పర్యటనలతో ప్రజా సమస్యలపై గ్రౌండ్ లెవల్లో పరిష్కారానికి ఆమె చేసిన కృషి ప్రశంసనీయం. అధికారులతో వరుస సమీక్షలు , సమావేశాలు నిర్వహించి పి.జి.ఆర్.ఎస్ అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించారు. జవాబుదారితనం, అంకిత భావంతో ప్రజలతో మమేకం అవుతూ వారి హృదయాలను గెలుచుకున్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ గా బాల్య వివాహాలు, వెట్టిచాకిరి నిర్మూలనకు ఖిబంగారు బాల్యంఖి కార్యక్రమం ద్వారా తీసుకున్న చర్యలకు గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు దక్కించుకొని జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. మొంథా తుఫాను కాలంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లాలో ఆమె తీసుకున్న చర్యల పట్ల ప్రజలు నేటికి కొనియాడుతున్నారు. పది రోజుల వ్యవధిలో జాతీయ స్థాయి వాటర్ షెడ్ మహోత్సవం, జాతీయ స్థాయి సారస్ డ్వాక్రా సమ్మేళనం , రాజధానిలో తొలిసారి చేపట్టిన







గణతంత్ర దినోత్సవ వేడుకలు, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం గుంటూరు జిల్లాలోనే పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల పాటు పౌష్టికాహారం వంటి అనేక కార్యక్రమాలు అన్సారియా మనస్సున్న పాలనకు నిదర్శనంగా నిలిచాయి. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు, సమస్యల పట్ల సత్వర స్పందనతో ప్రజల్లో మంచి ఆదరణ పొందారు. రాజధాని ప్రోటోకాల్ జిల్లాగా పేరుపొందిన గుంటూరులో నిత్యం బిజీబిజీగా గడుపుతూనే ప్రభుత్వం నిర్వహించే పలు ఐ వి ఆర్ ఎస్ సర్వేల్లో గుంటూరు జిల్లాను ఆమె అగ్రస్థానంలో నిలిపారు.

## ఒకే కుటుంబానికి చెందిన 3గ్గురు ఆత్మహత్యాయత్నం

### తల్లి,కూతురు మృతి

**నరసరావుపేట, క్రైమ్ మార్చి 29, ప్రభాతవార్త :** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వన్ టౌన్ సిఐ ఫిరోజ్ ఆదివారం తెలియజేశారు. ఈ



ఘటన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుందన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వారిలో ఇద్దరు చనిపోగా, ఒకరు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. స్థానిక స్టేషన్ రోడ్డులోని ఓ లాడ్జిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిలో కుంబా గోపి అనే వ్యక్తి శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో లాడ్జిలోని రూమ్ నెంబర్ 304లో దిగారన్నారు. గోపి భోపాల్‌లో అనస్థీషియా డాక్టర్‌గా పనిచేసు న్నారని చెప్పారు. అతనికి భార్య, మూడు సంవత్సరాల కూతురు ఉంది. ఆ పాపకు డౌన్ సిండ్రోమ్ ఉండటంతో కుటుంబంలో కొంతకాలంగా మానసిక ఒత్తిడిలో ఉన్నట్లు అనుమానిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం గోపి, తన భార్య, కూతురుతో కలిసి అనస్థీటిక్ లేదా ఇతర డ్రగ్స్‌ను ఇంజెక్ట్ చేసుకున్నట్లు తెలుస్తోందని తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి ముందు ఈ దృశ్యాలను కుటుంబ సభ్యులకు పంపించి, లాడ్జి లొకేషన్‌ను కూడా షేర్ చేశారన్నారు. వెంటనే స్పందించిన గోపి సోదరుడు లాడ్జికి చేరుకుని, ముగ్గురినీ తక్షణమే లైఫ్ లైన్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్య, కూతురు మృతి చెందగా, గోపి ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడని చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఫిరోజ్ తెలిపారు.

## తెదేపా పార్టీ కేంద్ర కార్యాలయంలో భద్రత,బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, మార్చి29, ప్రభాతవార్త:** టీడీపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా పరిశీలించారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చే ప్రజలకు, వీఐపీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే నిలిపి, ట్రాఫిక్ క్లియర్ చేయడంలో జాగ్రత్త వహించాలని సూచనలు చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రతీ వ్యక్తిని పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా సిబ్బందికి సూచించారు. కార్యక్రమం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే ఉంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.వి రమణమూర్తి(అడ్మిన్), ఏ.టి.వి. రవి కుమార్ (ఎల్ వీ), ఎస్సీ డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు, ఎస్బి సీఐ శ్రీహరి, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, సహా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ విభాగంలో అవకతవకల పై ప్రభుత్వానికి నివేదిక

## -గత ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి పనుల టెండర్లు,పనుల కేటాయింపులపై ఫిర్యాదు
## -పూర్తి నివేదిక పంపిన కమిషనర్ అశోక్




**గుంటూరు కార్పొరేషన్, మార్చి 29, ప్రభాతవార్త :** గుంటూరు కార్పొరేషన్ లోని ఇంజనీర్ విభాగంలో అవకతవకలపై నగర కమిషనర్ పై మయూర్ అశోక్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల టెండర్లు, పనుల కేటాయింపులపై అందిన వివిధ ఫిర్యాదుల మేరకు గత 5 ఏళ్ల కాలంలో జరిగిన అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ సర్వీస్ సంస్థ (ఏపిటిఎస్) నివేదిక మేరకు నగరపాలక సంస్థ క్షేత్ర స్థాయిలో చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం 157 పనులకు సంబంధించి 69 మంది కాంట్రాక్టర్లు అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించడం జరిగిందని, సదరు కాంట్రాక్టర్ లు గుంటూరు నగరపాలక సంస్థలో ఏ విధమైన పనులు చేయడానికి వీలు లేకుండా తాత్కాలికంగా బ్లాక్ లిస్టు లో పెట్టడం, భాధ్యులపై విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని నగర కమిషనర్ తెలిపారు. టెండర్లు, పనుల కేటాయింపుపై ఇంజినీరింగ్ అధికారులు ప్రాథమిక పరిశీలన చేశారని, అందులో కొంత మంది కాంట్రాక్టర్లు అభివృద్ధి పనుల్లో అవకతవకలకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణ జరిగిందన్నారు. సదరు తప్పిదాలకు పాల్పడిన కాంట్రాక్టర్లకు సంబంధించిన 146 పనులను తొలివిడతగా రద్దు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనుల కేటాయింపుపై సమగ్ర విచారణ చేయాలని, భాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని పేర్కొన్నారు.

# పెదకూరపాడులో ఘనంగా 44వ తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు,మార్చి29,ప్రభాతవార్త:** భవిష్యత్తులో ప్రతి ఎన్నిక గెలిచే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లేలా ప్రతి కార్యకర్త ప్రతిన భూనాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి,




పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్యలు పిలుపునిచ్చారు.. ఆదివారం నియోజకవర్గ కేంద్రం పెద్దకూరపాడులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నమ్మే తెలుగుదేశం పార్టీ కుటుంబంలో భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. దేశ రాజకీయ యవనికపై చోటు చేసుకున్న ఒక సంచలనానికి చరిత్రకు ఎన్టీఆర్ సాక్షిగా నిలిచరని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంతా ఉక్కు సంకల్పంతో పని చేస్తారని కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలి అనే అంశంపై తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆ దిశగా ఆలోచిస్తుందని అన్నారు. పార్టీ ఆవిర్భావ నాట్ నుంచి పార్టీని సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సూది రెడ్డి నరసింహారావు,, కంచర్ల దాసు, జొన్నలగడ్డ గోపయ్య, రాచకొండ కృష్ణయ్య, షేకు కరిముల్లా ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఎం.ఎస్.ఎం.ఇ ద్వారా పెదకూరపాడు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్న గుడిపూడి చిన్నరాజును ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కేకును కోసి పంచిపెట్టారు... కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జిల్లా రైతు సంఘం నాయకులు భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ అంద్ర ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు గల్లా శివ మైనారిటీ నాయకులు మిలటరీ మౌలాలి, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ అజిముల్లా, దిలీప్ మలాట్ రఫీ, కంచర్ల సుధాకర్, కంచర్లమార్క్, ఉప సర్పంచ్ జాగర్లమూడి రఘు, పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నుపాటి బుల్లిబాబు, పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలు ముంతాజు, మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు..

# కస్తాల గ్రామంలో ఘనంగా తెదేపా 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అచ్చంపేట, మార్చి 29, (ప్రభాతవార్త) :** పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కస్తాల గ్రామంలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా కస్తాల గ్రామ పార్టీ అధ్యక్షుడు కొర్ల కుంట్ల శ్రీధర్ మరియు సొసైటీ డైరెక్టర్ షేక్ ఖాజావలి మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి మరియు అప్పటి దుర్భర రాజకీయ పరిస్థితులకు చెక్ పెట్టేందుకు నందమూరి తారక రామారావు గారు తెలుగు దేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించే పార్టీగా తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ నిలిచిందని తెలిపారు. ఎన్టీఆర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, నారా చంద్రబాబు నాయుడు గారి విజన్‌తో రాష్ట్రాన్ని మరియు పార్టీని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు చురుకుగా పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని, అందరూ ఐక్యంగా, సమష్టిగా పనిచేస్తే తెలుగు దేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొర్ల కుంట్ల శ్రీధర్, సొసైటీ డైరెక్టర్ షేక్ ఖాజావలి, సయ్యద్ సుభాని, బూత్ కన్వీనర్లు వేమవరపు మాణిక్యరావు, గుడేటి రవి, గ్రామ బీసీ సెల్ నాయకులు బి. నాగేశ్వరరావు, బాలినేని సదాశివరావు, కంతమనేని లక్ష్మీనారాయణ (గ్రామ సలహాదారు)



తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.

# గ్రామాల అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు),మార్చి 29, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు మండలం, తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక



అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ అనంతరం రూ.32 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మరియు రూ.20 లక్షల వ్యయంతో సిసి రోడ్లను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. అన్నార్థుల ఆకలిని తీర్చేందుకు, పేదల కన్నీరు తుడిచేందుకు, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు, పేద ప్రజలు మరియు బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. యుగపురుషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ చేయడం ఎంతో గర్వకారణంగా వుందని చెప్పారు. పేద ప్రజలు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో కేవలం కేజీ బియ్యం రూ.2 లకే అందించారని తెలిపారు. రూ.32 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తవడం జరిగింది, దీంతో పరిపాలన ఎంతో వేగవంతం సాగుతుందని వెల్లడించారు. అంతేకాకుండా రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డను ప్రారంభించారు. దీనితో గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలియజేసారు. గ్రామాల అభివృద్ధి మరియు సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వము యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు గౌరవ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకు నియోజకవర్గ ప్రజలందరికీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్, శ్రీమతి హెనీ క్రిస్టినా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భీమినేని వందనాదేవి, గింజుపల్లి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు గింజుపల్లి శివరామ ప్రసాద్, తదితర కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వివిఐటి యూనివర్సిటీలో ఘనంగా మన్ కీ బాత్ వీక్షణ కార్యక్రమం

**గుంటూరు,మార్చి 29,ప్రభాతవార్త :** నంబూరు లోని వి.వి.ఐ.టి యూనివర్సిటీలో ఆదివారం నాడు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రతి నెల చివరి ఆదివారం నాడు దేశ ప్రజలతో తన మనసులోని మాటలను పంచుకునే కార్యక్రమం మన్ కీ బాత్ వీక్షణా కార్యక్రమం




ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్ మాధవ్ గారు హాజరయ్యారు. యూనివర్సిటీ విద్యార్థులు, చాన్సలర్ శ్రీ విద్యాసాగర్ గారు, ఏ.ఎన్.యు ఇంఛార్జ్ రెక్టార్ శ్రీ శివరాం ప్రసాద్ గారు మరియు బీ.జే.వై.ఎం కార్యకర్తలతో కలిసి మాధవ్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి, హాజరైన విద్యార్థులను ఉద్దేశించి విద్యాసాగర్ గారు మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం తమ యూనివర్సిటీలో నిర్వహించడం తమకు గర్వకారణమని, ఇకపై ఈ కార్యక్రమాన్ని ప్రతినెలా నిర్వహించే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్ మాధవ్ గారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ గారు ప్రధానమంత్రి అయిన తొలి సంవత్సరంలోనే మొదలుపెట్టి నిరాటంకంగా కొనసాగిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం యువతకు అత్యంత అవసరమైనది మరియు స్ఫూర్తిదాయకమైనదని పేర్కొన్నారు. ప్రతి మన్ కీ బాత్ కార్యక్రమంలోనూ యువతకు మరియు విద్యార్థులకు ఉపయోగపడే అనేక అంశాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావిస్తున్నారని ఇటువంటి అంశాలను గ్రహించడం ద్వారా యువత మరియు విద్యార్థులు లబ్ధి పొందాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ మన దేశ విదేశాంగ విధానం కారణంగా భారతీయులు ఎటువంటి అసౌకర్యానికి లోను కావట్లేదని, యుద్ధం లో చిక్కుకున్నటువంటి ఉక్రెయిన్ నుంచి ఆపరేషన్ గంగా ద్వారా మన దేశ పౌరులను ఏ ఇబ్బంది లేకుండా తిరిగి తీసుకురావడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పటికీ పెట్రోల్ మరియు డీజిల్ పైన ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేయడం ద్వారా వాటి ధరలు పెరగకుండా కేంద్ర ప్రభుత్వం నియంత్రించగలిగిందని తద్వారా నిత్యావసరాల ధరలు అదుపులో ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తోందని దీనికి మనందరం సహకరించాలని మరియు వికసిత భారత్ కొరకై పరిశ్రమించాలని, మన వంతు పాల్పంచుకోవాలని పేర్కొన్నారు. దీనిలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో కొత్తగా తీసుకొస్తున్న రేర్ ఎర్త్ మినరల్స్ పథకం మరియు సెమీ కండక్టర్స్ తయారీకి తీసుకు వస్తున్న పథకం గురించి వివరించారు. మన్ కీ బాత్ తో పాటు ప్రభుత్వ పథకాలను యువత మరియు విద్యార్థులు విరివిగా ఉపయోగించుకొని వికసిత భారత లక్ష్యంగా వారు కూడా పరిశ్రమించాలని మాధవ్ కోరుకున్నారు. ఈ సందర్భంగా మన్ కీ బాత్ క్విజ్ పోటీని నిర్వహించి అందులో గెలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ సి.హెచ్ తిరుపతి రావు , రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ వి గంగాధర్ , యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె ప్రదీప్ , యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కౌశిక్ , బిజెపి నాయకులు హరికృష్ణ, కార్తీక్ రెడ్డి, రంజిత్, సాయి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే

# తెదేపా లక్ష్యం

### మండలంలో ఘనంగా టిడిపి ఆవిర్భావం దినోత్సవం

**నరసరావుపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 వసంతాల తెలుగుదేశం పార్టీ భారీ కేకును వారు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా నాయకులు బ్రహ్మయ్య మాట్లాడుతూ అన్నా ఎన్టీఆర్ చేతుల మీదగా ఆవిష్కరించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలు, మహిళా, యువత, పేద వర్గాల పక్షాన నిలిచింది అన్నారు. పార్టీ ఆశయ సాధన కొరకు ఎన్టీఆర్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని ఖమ్మం నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు. యువనేత, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో పార్టీ మరింత పటిష్టంగా తయారైందన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తమ వంతు చేయూతనిస్తామని ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్య ధార రాజు, ఆయా గ్రామాల పెద్దలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3 దేవాలయాల బోర్డు మెంబర్‌గా గడదాసు అరుణ

**వట్టిచెరుకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శ్రీ జగన్నాధ స్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల ఆలయాలకు బోర్డు మెంబర్ గా 12వ డివిజన్ కు చెందిన జనసేన పార్టీ వీర మహిళా గడదాసు అరుణకుమారి నియమితులైనట్లు గుంటూరు పట్టణ జనసేన పార్టీ కార్యదర్శి గాదె లక్ష్మణరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులో వీర మహిళగా, ఒక సాధారణ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు క్రమశిక్షణ కల్గిన మహిళగా, అంచెలంచెలుగా ఎదిగి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని



కొనియాడారు. 2024 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పట్టణ జనసేన పార్టీ కార్యదర్శిగా గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విజయం కోసం నిరంతరం కృషి చేసిన మహిళాగా పట్టణ నాయకుల మన్ననలు పొందినట్లు వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయాలు అభివృద్ధి కొరకు శ్రమించి దేవాలయాల పవిత్రతను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అభివృద్ధికి కృషిచేసి భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గడదాసు అరుణ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నజీర్ అహ్మద్ , గుంటూరు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ సాగర్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ బలోపేతానికి తూర్పు నియోజకవర్గంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలసి కృషి చేస్తానాన్ని పేర్కొన్నారు.

# నల్లపాడు సమాధుల తోట ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య మార్చి 29, ప్రభాతవార్త** గుంటూరు రూరల్ పరిధిలోని నల్లపాడు ఎస్సీ కాలనీ దళిత క్రిస్టియన్ల సమాధుల తోటకు ప్రహరీ గోడ నిర్మాణానికి , సమాధుల తోట స్థల విస్తరణ కొరకు కొంత స్థలం సేకరణలో కూడా గుంటూరు జిల్లా కలెక్టర్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్, సంబంధిత ఇతర అధికారులు తగిన చొరవ చూపి చర్యలు చేపట్టాలని, భర్త చనిపోయిన మహిళలు గాజు పూసలు తీయడానికి ఒక గది నిర్మాణాన్ని సమాధుల తోట స్థలంలోనే చేపట్టాలని సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధ రావు, కాలనీ సంఘ పెద్దలు తదితరులు ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**భక్తి శ్రద్ధల మధ్య మట్టల ఆదివారం ఆరాధనలు**

స్థానిక ఏ ఈ ఎల్ సి చర్చిలో సంఘ కాపరి సీనియర్ పాస్టర్ రెవరెండ్ చేబ్రోలు రవి ఆధ్వర్యంలో సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధ రావు నేతృత్వంలో స్థానిక పెద్దలు, యూత్, స్త్రీల సమాజం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘ కాపరి క్రీస్తు వర్తమానాన్ని అందించారు. ఏసుప్రభు తన బోధనల ద్వారా మార్గమును సత్యమును జీవమును నేనే అని తెలిపారనీ సంఘ కాపరి వెల్లడించారు. నీతి నిమిత్తం హింసించబడువారు ధన్యులు అని పరలోక రాజ్యము వారిదేనని ఏసుక్రీస్తు సెలవు ఇచ్చిన వాక్యాలను సంఘ కాపరి బోధించారు. శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను, యేసు రక్తం ప్రతి పాపముల నుండి మనలను పవిత్రులుగా చేయును అనే సువార్త వాక్యాలను స్థానిక సంఘ కాపరి చేబ్రోలు రవి వివరించారు. కార్యక్రమంలో గుంటూరు ప్రఖ్యాత్, దాసరి దేవరాజు, పుల్లగూర ఆనందబాబు, సురే హరీష్, వంశీ, ఎస్. మోష, విప్పర్ల అమరేశ్వర రావు, గుంటూరు కోటయ్య, గద్దె పాల్, మేరుగ రత్నబాబు, స్థానిక సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘస్తులు అందరూ ఐక్యతతో ఈత మట్టలను చేత భూనీ యేసు రాజుకు జై అంటూ పెద్ద ఎత్తున దైవ ప్రార్థనలతో నల్లపాడు లోని పలు వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ సువార్తను ప్రకటించారు. సండే స్కూల్ పిల్లలు, స్త్రీల సమాజం , సంఘ సభ్యులు, సంఘ పెద్దలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలుగు రాజకీయాల్లో సంచలనం తెలుగుదేశం

## 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జూలకంటి



**కారంపూడి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగు రాజకీయాల్లో ఒక సంచలనం తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ఎడ్లబండిపై ఎక్కించి, డీజే మోతల నడుమ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఆవిష్కరించి భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారన్నారు. తెలుగు రాజకీయాల్లో సంచలనం సృష్టించారన్నారు. ఎన్టీఆర్ వేసి బీజానికి దార్శనికులైన చంద్రబాబు ప్రాణం పోశారని, నేడు మహావృక్షంలా మారిందన్నారు. పార్టీ సాధించిన విజయాలను ప్రజల విజయాలుగా భావించి అన్ని రంగాలను అభివృద్ధి పథంలో చంద్రబాబు, లోకేష్‌లు ముందుకు తీసుకుపోతున్నారని వివరించారు. కార్యకర్తల త్యాగాల పునాదులపై నిర్మించిన పార్టీ టీడీపీ అని, రాజకీయ చరిత్ర పుటల్లో ఈ రోజు మరువనిది అని గుర్తు చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మాచర్ల, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలోని పలు వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. 5వ వార్డు చెన్నకేశవ కాలనీలో పార్టీ నాయకులు నర్ర రాముడు ఆధ్వర్యంలో, 27వ వార్డు పార్టీ యువ నాయకులు షేక్ మోసిన్, 18వ వార్డులో గడియారస్తంభం సెంటర్లో పార్టీ నాయకులు మాచర్ల వాసు, 13వ వార్డులో, వడ్డె ఓబన్న సెంటర్లో పార్టీ నాయకులు మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జెండాలను ఆవిష్కరించి అన్న ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కజ్జం సైదయ్య, వజ్రం నాయక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెదేపా

## -నాగార్జున సాగర్ కుడికాలువ చైర్మన్ కాంతారావు

**గురజాల, మార్చి 29, ప్రభాతవార్త :** తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నాగార్జున సాగర్ కుడికాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు అన్నారు. పట్టణంలోని




టీడీపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగు వారందరిని ఒక్కటి చేస్తూ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారం దక్కించుకున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ మరణానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయకత్వం వహించి ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ 44 యేళ్లుగా దిగ్విజయంగా కొనసాగడానికే కారణం పార్టీ కార్యకర్తలే అన్నారు. టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. జాతీయస్థాయిలో తెలుగు వారి గొప్పతనాన్ని చాటిచెప్పిన ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో బలమైన పునాది వేసుకున్న టీడీపీ రానున్న రోజుల్లో యువనేత లోకేష్ నేతృత్వంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో కూడా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోటు నాగేశ్వరరావు, శ్యాంబాబు, అడపా శ్రీనివాసరావు, నేలవెల్లి బొల్లయ్య, నవ్వులూరి శ్రీరామ్మూర్తి, శరమాల హనుమంతురావు, పెరుమాళ్ల ప్రభాకరరావు, చిన్ని శ్రీనివాసరావు, చిత్రాల సుబ్బారావు, షేక్ నజీమూన్ తదితరులు పాల్గొన్నార

# యోగాతోపాటు ధ్యానంతో ఆరోగ్య రక్షణ

## శ్రీవేంకటేశ్వర యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకుడు వెంకటేశ్వర గురుజీ

**పిడుగురాళ్ల, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ యోగాతోపాటు ధ్యానం చేస్తే ఆరోగ్య రక్షణ సాధ్యపడుతుందని శ్రీవేంకటేశ్వర యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకుడు డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర గురూజీ అన్నారు. ఆదివారం పట్టణంలోని జానపాడు రోడ్డులో శ్రీవేంకటేశ్వర యోగా సేవా కేంద్రం సాధకుడు మోదదుగు శంకరరావు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. యోగాతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ మాజీ చైర్మన్ భవనాసి యల్లారావు, నకరికల్లు యోగ గురూజీ బ్రహ్మయ్య (శౌనక యోగి), అర్వపల్లి పూర్ణ రమేష్ (జయంత యోగి), ఆయుష్ కేంద్ర యోగ శిక్షకులు వై కోటేశ్వరమ్మ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

**నరసరావుపేట టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఆదివారం ప్రముఖ సామాజిక సేవకుడు కాసా రామ శ్రీను జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా కాపు యువసేన అధ్యక్షుడు కంచుపర్తి రవి కిరణ్ నాయకత్వంలో విజయవంతంగా జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో గ్రామస్థులు, యువత, సేవా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని నిర్వాహకులు తెలియజేశారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కాసా రామ శ్రీను మాట్లాడుతూ పుట్టినరోజును సంతోషంగా జరుపుకోవడం కంటే, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కనకా పుల్లారెడ్డి, రామిశెట్టి కొండ, సతీష్, సింగరాజు, నాగేంద్ర, మహిపతి వీరాంజనేయులు, నూకల హనుమంతరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంకిరెడ్డిపాలెం ఏ ఈ ఎల్ సి క్రీస్తు కరుణాలయంలో మట్టల ఆదివారం ప్రార్థనలు

**గుంటూరు విద్య,మార్చి 29, ప్రభాతవార్త :** అంకిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీ ఆంధ్రా ఎవాంజెలికల్ లూథరన్ క్రీస్తు కరుణాలయం చర్చి నందు సంఘ కాపరి గుంటూరు ఇర్మియా పాస్టర్ సమక్షంలో మట్టల ఆదివారం ప్రార్థన కార్యక్రమం జరిగిందనీ చర్చి కమిటీ సభ్యులు పెరికల చంటి తెలిపారు. సంఘ పెద్దలు, స్త్రీల సమాజం మహిళలు, సండే స్కూల్ పిల్లలు, సంఘస్తులు అందరూ కలిసి గ్రామ వీధులలో యూదుల రాజుకు జై అంటూ ఈత మట్టలను చేత భూనీ క్రమశిక్షణయుతముగా దైవ భక్తితో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అనంతరం చర్చిలో పాస్టర్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు . ఏసుక్రీస్తు ఈ లోకానికి సువార్తను ప్రకటించడానికి వచ్చిన దైవ అంశాలను, శ్రమల కాలములో ఆయన అనుభవించిన శ్రమల వృత్తాంతాలను, మట్టల ఆదివారం యొక్క ప్రత్యేకతను చర్చి పాస్టర్ వివరించారు. ప్రార్థన లో భక్తి శ్రద్ధలతో ఘనంగా దేవునిని స్తుతించారని కమిటీ సభ్యులు పేరికల చంటి తెలియచేశారు.



# పల్నాడు జిల్లా వార్త



## దాడులు,దౌర్జన్యాలు,దందాలను ప్రోత్సహించేదే లేదు

### పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** కక్షలు లేవు, కార్పణ్యాలు అంతకన్నా లేవు. దాడులు, దౌర్జన్యాలు, దందాలను ప్రోత్సహించేదే లేదు. మా వేట, ఆట అభివృద్ధి వైపే బాటలు వేస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి అందించి, అసాధారణ శక్తిగా ఎన్టీఆర్ ఎదిగారన్నారు. 21 నెలల కూటమి ప్రభుత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల కృషితో మాచర్ల నియోజకవర్గ ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని



చెప్పారు. ఆదివారం స్థానిక పార్కు సెంటర్‌లో జరిగిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు చూస్తున్నారని చెప్పారు. వరికపూడిసెల, జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు త్వరలో సాగు,తాగునీటి కష్టాలు శాశ్వతంగా తొలగనున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో



వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం వేదికపై పార్టీ సీనియర్ నాయకులు, యాక్టివ్‌గా ఉండే కార్యకర్తలు, కేసుల్లో ఇబ్బంది పడిన కేడర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పార్టీని స్థాపించి, దేశ రాజకీయాల్లో రికార్డులు తిరగరాసేలా తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. అనేక సంస్కరణలతో ఉమ్మడి ఏపీకి సుపరిపాలన చంద్రబాబు నేతృత్వంలో విద్య, వైద్యం, రైతాంగం రంగాలకు ఇది సువర్ణయుగమని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, ఎనుముల కేశవరెడ్డి, మాచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజబోయిన మల్లీశ్వరి మధుయాదవ్, పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పంగులూరు అంజయన, జిల్లా అధ్యక్షులు రెడ్యానాయక్, మున్నా రాంబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో మనసులో మాట కార్యక్రమంలో



**మాచర్ల, మార్చి 29, ప్రభాతవార్త:** స్థానిక కస్తూరిబా పాఠశాలలో నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో బీజేపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఏలూరు శశికుమార్, ఎస్సీ మోర్చా పల్నాడు జిల్లా అధ్యక్షులు మేడం మధుబాబు సూచనలతో పల్నాడు జిల్లా మనసులో మాట కార్యక్రమం కన్వీనరు దర్శి విజయకుమార్ కస్తూరిబా పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ అసెంబ్లీ కన్వీనరు జిల్లా నాయకులు నాసరయ్య, గుమ్మడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు.

## తెదేపా హయాంలోనే గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి : ప్రత్తిపాటి

-పారిశ్రామిక పెట్టుబడులు వస్తేనే ప్రజలకు సంక్షేమం

-రాష్ట్రానికి ఆదాయం, అభివృద్ధి

-సాగునీటి కాలువలపై త్వరలోనే డ్రాపుల నిర్మాణం,షట్టర్ల ఏర్పాటు



**యడ్లపాడు, మార్చి 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ పౌర సేవలతో పాటు.. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో కూటమిప్రభుత్వం చురుగ్గా స్పందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి దశలవారీగా నిధులు మంజూరు అవుతాయని, వచ్చే రెండు, మూడేళ్లలో మొత్తం అభివృద్ధి పూర్తి చేస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చెప్పిన సమస్యలు విన్న ప్రత్తిపాటి.. కమిషనర్ కృష్ణతేజలు త్వరలోనే అన్నీ పరిష్కారమవుతాయని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ప్రత్తిపాటి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. పెట్టుబడులు వస్తేనే ప్రజలకు సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధి. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు తీవ్రంగా కష్టపడి సాధిస్తున్న పెట్టుబడుల వల్ల అంతిమంగా లబ్ధి కలిగేది తమకేననే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. పెట్టుబడులు రాకుంటే రాష్ట్రానికి ఆదాయం, అభివృద్ధి రెండూ ఉండవని, ఒక లక్ష కోట్ల పెట్టుబడి వస్తే, దానిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వానికి రూ.25వేల కోట్ల ఆదాయం లభిస్తుందన్నారు. జగన్ ఐదేళ్ల చేసిన అప్పులు..వడ్డీలు తీరుస్తూనే, ప్రజలకు అవసరమైన అన్ని పథకాలను ప్రభుత్వం సకాలంలో అందిస్తోందన్నారు. ఉచిత బస్సు, తల్లికి వందనం, దీపం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటు, మహిళల్ని, రైతుల్ని ఆర్థికంగా స్థిరపరచాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనని ప్రత్తిపాటి చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో అన్నిరకాల అభివృద్ధి నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. సాగునీటి కాలువలపై 32 షట్టర్ల ఏర్పాటు..నియోజకవర్గంలోని తాగు, సాగునీటి అవసరాలు తీర్చే ఎత్తిపోతల పథకాల నిర్వహణను రైతుల భాగస్వామ్యంతో ప్రభుత్వమే చేపట్టనుందన్నారు. కాలువ డ్రాపుల నిర్మాణంతో పాటు... వాటిపై ఏర్పాటు చేసే 32 షట్టర్లను త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దినేని శివరామకృష్ణ, మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, ముద్దన తులసమ్మ, పోపూరి వెంకటేశ్వర్లు, తులసి రత్తయ్య, పోపూరి శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో జ్యోతి బాస్, డ్వామా పీడీ చారి, డిపివో నాగేశ్వరరావు నాయక్, ఎంపీడీవో , అధికారులు, కూటమి నాయకులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి సాధ్యమైంది : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయంటే దానికి కారణం తెలుగుదేశం పార్టీయేనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్. జానీసైదా, పార్టీ జిల్లా కార్యదర్శి నల్లపాటి రాము, నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో టీడీపీ పెట్టిన తొమ్మిది నెలలోనే ముఖ్య మంత్రి పదవి అధిరోహించి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవంగా నందమూరి తారక రామారావు మారారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతోమంది మహానేతలను, మహా నాయకుల్ని, గొప్ప కార్యకర్తలని తయారు చేసిందన్నారు. ఎన్ని సంక్షోభాలు వచ్చినా కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. ఇలాంటి పార్టీలో నన్ను గెలిపించి, ఎమ్మెల్యేగా చేసి ప్రజాసేవలో



నన్ను భాగస్వామ్యం చేసిన సీఎం నారా చంద్రబాబుకి రుణపడిఉంటానన్నారు. పార్టీని కార్యకర్తలను కాపాడుకోవడం తన బాధ్యతని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. .. పసుపు పండగలా టిడిపి ఆవిర్భావ దినోత్సవం .... తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసరావుపేట నియోజకవర్గం లోని పట్టణ మండల కేంద్రాలు, పలు గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా, టీడీపి నరసరావుపేట నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే అరవింద బాబు, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి జెండాను ఎగరవేశారు. అనంతరం, పెద్ద చెరువు ఆంధ్రభవన్ వద్ద, 3, 11, 23, 14, 24, 18 వ వార్డులలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో టిడిపి జెండా ఆవిష్కరణలు, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, ఎన్జిఓ కాలనీలో మాజీ శాసన సభాపతి, దివంగత నేత డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు పాల్గొన్నారు. రొంపిచర్ల, నరసరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో టీడీపి జండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

### ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మార్చి 29,ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల రాజకీయాన పెనుసంచలనం సృష్టించి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ముందుకు సాగాలన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రూ.2లకే కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. ఎన్నో సంక్షేమ




పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తితో కలిసి పాల్గొన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ పార్టీని స్థాపించిన తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని బావించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ప్రశంశలు కురిపించారు. ఎన్టీఆర్ ఆదర్శాలతో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకు పోతుందన్నారు. మనందరం ఎన్టీఆర్ స్ఫూర్తితో పథకాలు ప్రవేశపెట్టి రాజకీయ నేతలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి రాజకీయ నేత ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముందుగా వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే యరపతినేని, టీటీడీ బోర్డు సభ్యుడు జంగాకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పూలమాలలు, దుశ్శాలువలతో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్‌లో నేతలు పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వల్లెల గార్డెన్స్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ జోన్ – 2 రీజనల్ అకాడమిక్ కాన్ఫరెన్స్‌లో శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## రంగస్థల సంబరానికి సిద్ధమవుతున్న యడ్లపాడు

-యడ్లపాడు వేదికగా 23వ జాతీయ నాటిక పోటీలు

-ఏప్రిల్ 3 నుంచి 5 వరకు పోటీల నిర్వహణ

-పులకించనున్న పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం

-కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ ముత్తవరపు

యడ్లపాడు, మార్చి 29, ప్రభాతవార్త : స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం ఆధ్వర్యంలో 23వ జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం యడ్లపాడులో పరిషత్ అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు సాగే ఈ ప్రదర్శనల్లో



రాష్ట్రవ్యాప్తంగా వివిధ పరిషత్తుల్లో ఉత్తమ రచనలు, బహుమతులు సాధించిన పది మేటి నాటికలు ప్రేక్షకులను అలరించనున్నాయి. కళాభిమానులను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు ఈసారి వినూత్నంగా ఎంట్రీ కూపన్ల ద్వారా లక్కీడ్రా నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించనున్నారు. పురస్కారాలు–సత్కారాలు ఈ ఏడాది వేడుకల్లో భాగంగా రంగస్థల, సినీ రంగ ప్రముఖులకు ఘన సత్కారాలు చేయనున్నారు. సుప్రసిద్ధ నటులు, దర్శకులు ఉప్పులూరి సుబ్బరాయశర్మకు ప్రతిష్టాత్మక పుచ్చలపల్లి పురస్కారం అందజేయనుండగా, తెలుగు అకాడమీ ఛైర్మన్, పౌరాణిక నాటక రంగంలో విశేష గుర్తింపు పొందిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణను పుచ్చలపల్లి సుందరయ్య వేదిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నారు. నాటకాల్లో పాల్గొనే ప్రతి మహిళా కళాకారిణిని ఆడపడుచుగా గౌరవిస్తూ సత్కరించడం ఈ సంస్థ ఆనవాయితీగా వస్తోంది. పోటీల్లో తీర్పు విషయంలో పూర్తి పారదర్శకత కోసం ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు వంటి విభిన్న రంగాలకు చెందిన 20 మందిని న్యాయనిర్ణేతలుగా ఎంపిక చేయడం విశేషం.

ప్రదర్శన వివరాలు...తొలిరోజైన ఏప్రిల్ 3న వీరన్నపాలెం వారి దీపం కింద చీకట్లి, విశాఖ వారి (అ) సత్యం, కాకినాడ బీవీకే క్రియేషన్స్ వారి కన్నీటికి విలువెంత నాటికలు ప్రదర్శితమవుతాయి. ముఖ్యంగా కన్నీటికి విలువెంత నాటికలో ఏడుగురు మహిళా కళాకారిణులు నటించడం నాటక చరిత్రలోనే ఒక రికార్డుగా నిలవనుంది. రెండో రోజు ఏప్రిల్ 4న హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ వారి అమ్మ చెక్కిన బొమ్మ, స్త్రీ మాత్రే నమః, గుంటూరు శ్రీరమణ కళానిలయం వారి మాతృత్వం నాటికలతో పాటు యడ్లపాడు మానవతా సాగరి బృందం మంచివారే.. కానీ అనే ప్రత్యేక హాస్య నాటికతో ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తనున్నారు. ముగింపు రోజైన ఏప్రిల్ 5న విజయవాడ సాంస్కృతిక సమితి వారి మమ్మల్ని బ్రతకనివ్వండి, కట్రపాడు ఉషోదయ కళానికేతన్ వారి మంచి మనసులు, విశాఖ తెలుగు కళాసమితి వారి చిటికేన వేలు నాటికలతో ఈ కళా ప్రదర్శనలు ముగియనున్నాయి. ప్రదర్శన ముగింపు అనంతరం బహుమతి ప్రదానం ఉంటుంది. మూడు రోజుల పాటు ప్రతిరోజూ రాత్రి 9 గంటలకు ప్రేక్షకులకు అల్పాహారం ఏర్పాటు చేయడంతో పాటు, కళాకారులకు పారితోషికం, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేయనున్నారు. తెలుగు నాటక వైభవాన్ని చాటిచెప్పే ఈ మహా ప్రదర్శనలకు కళాభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ముత్తవరపు రామారావు, ఉపాధ్యక్షులు జరుగుల శంకరావు, వేదిక సంయుక్త కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, ముత్తవరపు పద్మారావు, బొప్పన్న నరసింహారావు(బుజ్జి), షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యడ్లపాడు, మార్చి 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా గ్రామాలలో పార్టీ జెండాల అవిష్కరణ అదేవిధంగా నందమూరి తారక





రామారావు విగ్రహాలకు పూల మాలలు వేసి పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెంఘీజఖాన్ పేటలో జెండా ఆవిష్కరణలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ ఈనాదుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలలో అయా గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం

**నరసరావుపేట టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ నూతన నిర్మాణానికి ఆదివారం భక్తులు విరాళం అందించారు. నరసరావు పేట వాస్తవ్యులు, వెంకటేశ్వర ఫార్మాసూటికల్స్ అధినేత కొత్త మాసు పెద్దన్న రాధిక లక్ష్మి లు రూ.3,00,01100 లను ఆలయ ఈవో నలబోతు. మాధవిదేవికి ఆదివారం



అందజేశారు. విరాళం అందించిన దాతలకు ఆలయ అర్చకులు, ఈవో మాధవి దేవి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఈవో మాధవి దేవి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణానికి విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. విరాళం అందజేసిన దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్ కాకుమాను బదిరి నారాయణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## తెదేపా శ్రేణులకు సన్మానం

**నరసరావుపేట టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని టీడీపీ శ్రేణులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రారంభం అయినప్పటి టీడీపీ వెంటే ఉంటూ సేవలు అందిస్తున్న పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని వెంగళరెడ్డి నగర్ లో టీడీపి సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఘనంగా సత్కరించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. తాము చేసిన, చేస్తున్న సేవలకు గుర్తుగా గుర్తుపెట్టుకొని సత్కరించిన



యువ టిడిపి నాయకులను వారు ఎంతగానో అభినందించారు. ఇది టీడీపి సంస్కారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మదిన రసూల్, పలనాడు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు షేక్. అఖిల, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ, ఐటిడిపి మస్తాన్, వార్డు ప్రెసిడెంట్ మీరా సాహెబ్, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**నరసరావుపేట టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** కార్యకర్తలే టీడీపికి బలమని, వారి త్యాగం, కష్టం, విశ్వాసమే పార్టీకి పునాది అని టీడిపి జిల్లా అధ్యక్షుడు షేక్. జానీ సైదా పేర్కొన్నారు. పసుపు జెండా కేవలం ఒక గుర్తు కాదని, అది మా ఆత్మగౌరవానికి ప్రతీకయని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్. జానీ సైదా, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, షేక్ రఫీ,జనార్దన్ లతో కలిసి టీడీపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు జానీ సైదా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో కార్యకర్తల పాత్ర అపారమన్నారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, కార్యకర్తలు ఎప్పుడూ పార్టీకి అండగానే నిలిచారని గుర్తుచేశారు. పదవులు ఉన్నా లేకున్నా, ప్రతి కార్యకర్త పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, అంకితభావం అమూల్యమని కొనియాడారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ ఎల్లప్పుడూ తోడుంటుందని, ఇది కేవలం రాజకీయ సంబంధం మాత్రమే కాకుండా ఒక కుటుంబ బంధమని తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ పార్టీకి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పని చేయడం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం తెలుగుదేశం పార్టీ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మండల నాయకులు, యువత, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా మట్టల అదివారం వేడుకలు

**యడ్లపాడు, మార్చి 29, ప్రభాతవార్త :** క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయాన్నే ఈత కొమ్మలకు రంగురంగుల పూలతో అలంకరించారు. హోసన్నా హోసన్నా అంటూ వీధుల్లో జయజయ ధ్వానాలతో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మహిళలు, పిల్లలు ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. తిమ్మాపురం లూథరన్ చర్చిలో పాస్టర్ చిన్నం డేవిడ్ సుదీప్ సాగర్



ఆధ్వర్యంలో నిర్వహణ జరిగాయి. అనంతరం చర్చిలలో ప్రత్యేక ఆరాధన, వాక్య పరిచర్య నిర్వహించారు.

# బాపట్ల జిల్లా వార్త



## హైందవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**రేపల్లె, మార్చి 29, (ప్రభాతవార్త):** పట్టణంలోని 1,10,14,15 వార్డులలో,రేపల్లె మండలంలోని నల్లూరు గ్రామంలో ఆదివారం శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.హైందవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా రామాలయాలలో జరిగిన పూజా కార్యక్రమాలలో వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ పాల్గొన్నారు.భక్తులకు శ్రీరాముని అనుగ్రహం కలగాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## రామాలయంలో అలరించిన బ్రహ్మోత్సవాలు

**రేపల్లె, మార్చి 29, (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీ పట్టాభిరామస్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన బ్రహ్మోత్సవాలు అలరించాయి.6వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీ పట్టాభిరామస్వామికి సుప్రభాత సేవలు,మహా పూర్ణాహుతి హోమం,పల్లకి సేవ,గరుడధ్వజారోహణ,పంచామృతాలు,వండ్ల రసాలు,పవిత్ర జలాలతో చక్ర స్నాన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ద్వాదశ ప్రదక్షిణలు నిర్వహించి 12 రకాల పుష్పాలతో శ్రీ పట్టాభి రామస్వామికి పుష్పయాగం,తీర్థగోష్టి చేశారు.మహిళా భక్తులు విష్ణు సహస్ర పారాయణం, శ్రీసూక్తం,లలితా సహస్రనామం,శ్రీరాముడి భక్తి గీతాలను ఆలపించారు.భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.



## తెలుగుజాతి ఆత్మగౌరవానికి 44 ఏళ్లు

### - సీనియర్ కార్యకర్తలే తెదేపాకి అసలైన బలగం -బాపట్లలో మిన్నంటిన తెదేపా ఆవిర్భావ వేడుకలు

**బాపట్ల,మార్చి29,ప్రభాతవార్త:** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు నాటిన పసుపు మొక్క నేడు 44 వసంతాలు పూర్తి చేసుకుని 45వ ఏట అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గంలో పసుపు పండుగ



అంబరాన్నంటింది. స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి..**

ముందుగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పార్టీ కార్యాలయ ప్రాంగణంలోని విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల జైత్రయాత్ర, నినాదాల మధ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.1982లో పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు, అధికారం ఉన్నా లేకపోయినా పసుపు జెండానే ఊపిరిగా బతుకుతున్న సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే స్వయంగా శాలువాలు కప్పి, పూలమాలలతో



ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ పిలుపునిచ్చినప్పుడు ఏ ఆశ లేకుండా, కేవలం తెలుగుజాతి బాగు కోసం పార్టీలోకి వచ్చిన ఈ మహానుభావులే నేడు తెలుగుదేశానికి అసలైన పునాదులు అని అన్నారు. సీనియర్ నాయకులను గౌరవించుకోవడం అంటే తెలుగుదేశం చరిత్రను గౌరవించు కోవడమేనని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చి ప్రపంచ పటంలో నిలబెట్టారన్నారు.నేడు 74 ఏళ్ల వయస్సులో కూడా యువకుడిలా కష్టపడుతున్న కూటమి ప్రభుత్వం అదే స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

**బాపట్లను ప్రథమ స్థానంలో నిలుపుదాం..**

బాపట్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అబద్ధపు రాజకీయాలను తిప్పికొట్టి చంద్రబాబు గారి నాయకత్వంలో అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్ : ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు, మార్చి 29, (ప్రభాతవార్త) :** దేశంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన తొలినేత స్వర్గీయ నందమూరి తారక రామారావుని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నియోజకవర్గ కేంద్రం వేమూరులో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ 44ఏళ్ళ సుదీర్ఘకాలంలో తెలుగుదేశం పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి ముందుకు సాగుతుందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే పరిపాలన సాగించారన్నారు. అదే రీతిలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు యువనేత లోకేష్ గుర్తింపు ఇచ్చే విధంగా పని చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అనేవి తెలుగుదేశం పార్టీ ద్వారానే ఏర్పడ్డాయి అన్నారు. అటువంటి పార్టీకి ప్రతి కార్యకర్త అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ కేక్‌ని కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీనియర్



పార్టీ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీకృష్ణ, తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు గారా వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి సురేష్‌బాబు, వాకా శేషుబాబు, తమ్మా శివారెడ్డి, డాక్టర్ కనగాల మధుసూదన్‌ప్రసాద్, కిషోర్, ఉక్కుర్తి నాగయ్య, షేక్ హనీఫ్, మన్నే పని, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## పేదల సంక్షేమమే ఎన్టీఆర్ జీవిత లక్ష్యం : తూనుగుంట్ల సాయిబాబా

భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 29, ప్రభాతవార్త:తెలుగువారి ఆత్మగౌరవంతోపాటు పేదల సంక్షేమమే ఎన్టీరామారావు జీవిత లక్ష్యంగా కొనసాగిందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.ఆదివారం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్ద ఎన్టీరామారావు వి గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.పార్టీ కార్యకర్తలు,అభిమానులుకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగదా జరిగిన సభలో తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్న పరిస్థితులను గమనించిన ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని చెప్పారు.1982 సంవత్సరం మార్చి 29వ తేదీ పార్టీని స్థాపించిన ఎన్టీరామారావు కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టారని తెలిపారు.రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించిన సందర్భంగా తెలుగు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు.పేదల సంక్షేమంలో భాగంగా తిండి,దుస్తులు,పక్కా గృహ నిర్మాణం వంటి పథకాలతో పాటు వృద్ధాప్య పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం ప్రశంసనీయమన్నారు.ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని ఆయన చెప్పారు.ఎన్టీఆర్ కోవలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన చేస్తున్నారని ఆయన వివరించారు.రానున్న రోజులలో ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల మాజీ ఉపాధ్యక్షుడు యడ్ల జయశీలరావు,నాయకులు డొక్కు శ్రీనివాస రావు,కంభం సుధీర్,గాత్రం భావనారాయణ, కుంచె వెంకటేశ్వరరావు,హబీబుల్లా ఖాన్,బడుగు సాంబశివుడు,యార్లగడ్డ పాండురంగారావు, పి.పున్నారావు,నాగరాజు,కొలుసు పోతురాజు, కె.గోపి,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పల్లెకోనలో..**

మండలంలోని పల్లెకోనలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ



కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెదేపా పతాకాన్ని ఎగురవేశారు.ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు.ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన అందిస్తున్నాని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మాజీ ఎంపిపి వేజళ్ళ సతీష్‌బాబు,మాజీ సర్పంచ్‌లు మండవ రామకోటేశ్వరరావు,రాయన ప్రసాదరావు, పార్టీ నాయకులు సాంబశివరావు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ కట్..!

### -15వ తేదీ నుంచి కఠిన నిబంధనలు అమలు -నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు: బాపట్ల పట్టణ సీఐ రాంబాబు

**బాపట్ల, మార్చి 29,ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారుల భద్రతే లక్ష్యంగా బాపట్ల పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు, డిఎస్పీ జగదీష్ నాయక్ పర్యవేక్షణలో




పట్టణంలో నో హెల్మెట్ నో ఫ్యూయల్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ పట్టణ సీఐ రాంబాబు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహన ప్రయాణంలో హెల్మెట్ ప్రాణరక్షక కవచం లాంటిదని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు వాహనదారులకు అవగాహన కల్పిస్తామని, ఆ తర్వాత నిబంధనలు కఠినతరం చేస్తామని స్పష్టం చేశారు. 15వ తేదీ నుంచి హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులకు వస్తే పెట్రోల్ పోయవద్దని ఇప్పటికే యాజమాన్యాలకు సూచించినట్లు తెలిపారు.కేవలం పెట్రోల్ నిలిపివేయడమే కాకుండా, హెల్మెట్ ధరించని వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం భారీ అపరాధ రుసుము విధిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని, క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పిట్టలవానిపాలెంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పిట్టలవాని పాలెం, మార్చి29, ప్రభాతవార్త:** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, పేదల పెన్నిధి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పిట్టలవానిపాలెం మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బాపట్ల



నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.ముందుగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖిఖిజోహార్ ఎన్టీఆర్.. వర్ధిల్లాలి తెలుగుదేశంఖిఖి అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. అనంతరం పిట్టలవానిపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు,తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి, సంక్షేమ పాలనను ప్రజలకు పరిచయం చేసిన మహనీయుడు ఆయన అని కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు,పక్కా గృహాల వంటి పథకాలతో పేదల గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నేడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మళ్ళీ రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేస్తోంది అని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా పిట్టలవానిపాలెం మండల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని. కార్యకర్తలు పార్టీకి వెన్నెముక వంటివారు అని,పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాను అని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలి అని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా మట్ల ఆదివారం వేడుకలు

**రేపల్లె, మార్చి 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ఇసుకపల్లి క్రీస్తు లూథరన్ దేవాయలంలో మట్ల ఆదివారం వేడుకలు వైభవంగా జరిగాయి.రెవరెండ్ పాస్టర్ పుట్ట అబ్రహం,సంఘ పెద్దల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.చిన్నారులు



ఆకర్షణీయమైన దుస్తులు ధరించి ఖర్జూరపు మట్టలు,ఈత చెట్టు మట్టలు ప్రదర్శిస్తూ హోసన్న హోసన్న హేసన్న,హేసన్న అనే భక్తి గీతాలను ఆలపించారు.ఈ సందర్భంగా పాస్టర్ పుట్ట అబ్రహం మాట్లాడుతూ ఏసుక్రీస్తు యెరూషలేములో గాడిదపై ఊరేగింపుగా ప్రవేశించినప్పుడు యూదులు తమ రాజుగా స్వాగతం పలికారన్నారు.ఆ రోజు నుంచి ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారాన్ని మట్ల ఆదివారంగా జరుపుకుంటున్నామన్నారు.క్రైస్తవ భక్తులు ఉపావాస దీక్షలు చేస్తూ ఏసు క్రీస్తును ఆరాధించడం నిజమైన విశ్వాస లక్షణమని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జి.ప్రశాంత్ కుమార్,పొంతగాని రమేష్,కట్టుపల్లి రాజభూషణం,అజయ్ కుమార్,డానియల్,డేనియల్ రాజ్,చెరుకూరి శ్యామ్ బోస్,సముద్రాల ప్రభుకిరణ్,కర్ర రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరులో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**వేమూరు మార్చి 29, (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెయిన్ రోడ్లో వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు



చేశారు. టిడిపి నాయకులు కాకర్లమూడి గ్రామానికి చెందిన బొల్లిముంత నాగరాజు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదివారం మధ్యాహ్నం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే ఆనందబాబు అభివర్ణించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు నాగరాజును అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గ్లోరి యూనెట్ సొపాటి,పార్లమెంట్ అధికార ప్రతినిధి

**పిట్టలవాని పాలెం, మార్చి29, ప్రభాతవార్త:** గౌరవ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పిలుపు మేరకు ఆదివారం పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్ జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి పాల్గొని మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారని, మనము పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, తెలుగు దేశం పార్టీ తెలుగు అనుకూల భావజాలాన్ని అనుసరిస్తుంది అని,తెలుగు



ప్రాంతీయ గర్వాన్ని నొక్కిచెబుతూ, రైతులు, వెనుకబడిన కులాలు మరియు మధ్యతరగతి ప్రజల పార్టీగా పనిచేస్తూ, కాంగ్రెస్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా ఇది స్థాపించబడింది అని తెలిపారు. పార్టీ జెండాలో శ్రేయస్సు మరియు శక్తికి ప్రతీకగా పసుపు రంగు నేపథ్యం, కుటుంబాలకు ప్రతీకగా ఇల్లు, రైతులకు నాగలి మరియు కార్మికులు మరియు పురోగతికి ప్రాతినిధ్యం వహించే చక్రం ఉంటాయి అని. మన పార్టీ అధికారిక ఎన్నికల చిహ్నం సైకిల్ అని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో స్థాపించిన మన పార్టీ ఇప్పుడు కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ తెలుగుదేశం పార్టీ అంటే కార్యకర్తలు,కార్యకర్తలు అంటే తెలుగుదేశం పార్టీగా దినదినాభివృద్ధి చెందుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బాబు,చిన్నబాబు ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి పరుగులు తీస్తున్నాయి అని,బాపట్ల నియోజకవర్గంలో శాసనసభ్యులు వర్మ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా రాష్ట్ర రాజధాని అమరావతిని రాజధానిగా శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం చేసి తెలుగువారి ఆత్మగౌరవం కాపాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా గర్విస్తున్నాను అనుటలో ఎలాంటి సందేహం లేదు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక గ్రామస్తులు మొవ్వ రమేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మట్టల ఆదివారం ప్రార్థనలు

**కొల్లిపర, మార్చి 29, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు.క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు వేషధారణతో ర్యాలీలు నిర్వహించారు.దైవ సందేశాన్ని ఫాస్టర్లు వినిపించారు. చెముడుబాబు, దావులూరు,తూములూరు,చింతలపాలెం,అన్నవరం,కుంచవరం,సిరిపురం,దంతల వారు,చివలూరు,అన్నవరపులంక,కొల్లిపర తదితర గ్రామాలలో ఈత,ఖర్జూర మట్టలను ప్రదర్శిస్తూ ఊరేగింపు నిర్వహించారు.చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్ధనలు చేశారు.



## రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : తెదేపా నాయకులు

**చెరుకుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి నాయకులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో పార్టీ నాయకులు పార్టీ జండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ పట్టణ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య అధ్యక్షత వహించారు. నాడు ఎన్టీ రామారావు రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని లక్ష్యంతో



తెలుగుదేశం పార్టీని స్థాపించారని నాటి నుండి నేటి వరకు పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందని సీనియర్ నాయకులు ఎం ఆర్ కె మూర్తి అన్నారు. నాటి నుండి ఉమ్మడి రాష్ట్రంగా హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషి తెలుగు రాష్ట్రాలకు చిరస్మరణీయమని బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రెటరీ మల్లాది రామకృష్ణ అన్నారు. నేడు స్వర్ణాంధ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమీ ప్రభుత్వం రాష్ట్రంలోని నలుమూలల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి దిక్సూచిగా మారుతుందని మండల పార్టీ కార్యదర్శి దివి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి రాజధానిగా ప్రభుత్వం చేస్తున్న కృషి తెలుగుదేశం పార్టీని తరతరాలకు ఆదర్శనీయంగా నిలుస్తుంది అని ఎం ఆర్ కె మూర్తి అన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు,రావూరి ఆంజనేయులు ,ఆరేపల్లి నాగ పార్వతి , సొంటి కోటయ్య, పీటా శ్రీనివాసరావు, రత్తయ్య, వాకా రామకృష్ణ ,లీలా కృష్ణ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మట్ల ఆదివారం వేడుకలు

**నగరం, మార్చి 29, ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు యెరూషలేము నగరంలోకి ప్రవేశించిన జ్ఞాపకార్థం, గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం క్రైస్తవులు జరుపుకునే పవిత్రమైన పండుగ మట్టల ఆదివారం. పండుగ సందర్భంగా తాటి మట్టలను చేతబూని, ప్రత్యేక ప్రార్థనలు, ఊరేగింపులతో ఏసుక్రీస్తును విశ్వాసులు స్మరించుకుంటారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చర్చిల ఆధ్వర్యంలో క్రైస్తవులు, చిన్నారులు తాటి మట్టలకు పువ్వులతో అలంకరించి మట్టలతో ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ ఏసుప్రభువుకు స్వాగతం పలికారు. పలుచర్చిలలోని పాస్టర్‌లు విశ్వాసులకు క్రీస్తు సందేశాన్నిచ్చారు. ఏసుక్రీస్తు తన శిష్యులతో కలిసి గాడిదపై యెరూషలేముకు వచ్చిన దృశ్యాన్ని, ప్రజలు తమ తాటి మట్టలను దారిలో పరిచి స్వాగతం పలికిన ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చుక్క పాల్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెనాలి టౌన్,మార్చి29,(ప్రభాతవార్త):** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని, మాజీ మంత్రి తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి, స్వర్గీయ ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు కారణజన్ముడని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిన నాయకుడని చట్టసభల్లోకి సామాన్యులను సైతం పంపి సామాజిక సాధికారత చేతల్లో చూపించిన



నాయకుడని తెలిపారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు ఆస్తిలో హక్కు గాని నిరుపేదలకు సొంత ఇంటి కల పక్కా గృహ నిర్మాణాలు కానీ మహిళల కోసం ఆడపిల్లల చదువు నిమిత్తం మహిళా విశ్వవిద్యాలయం స్థాపన ప్రత్యేకంగా రైతుల కోసం ఉచిత విద్యుత్తు లాంటి కార్యక్రమాల్లో ప్రజల మనసులు చెరగని ముద్ర వేసుకున్నారని అలాంటి నాయకులు అరుదుగా జన్మిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చెందిందని ముఖ్యంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం తెలుగు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్,ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్,డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కేసన కోటేశ్వరరావు,డాక్టర్ ఆవుల చక్రవర్తి,డాక్టర్ సత్యనారాయణ, జొన్నకూటి సుధా మాధవి, పలువురు పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలకు వస్త్రాలు పంపిణీ

**మంగళగిరి, మార్చి 29,ప్రభాతవార్త :** మంగళగిరి ఆంజనేయ కాలనీలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ కౌన్సిలర్ వంగర పెద్ద లక్ష్మయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవాడ హనుమంతరావు జ్ఞాపకార్థం వార్డులో సీనియర్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు గోవాడ దుర్గారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. మహిళలకు చీరలు, పురుషులకు పంచె కండువాలను పంపిణీ చేశారు. రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, మాజీ కౌన్సిలర్ వంగర పెద లక్ష్మయ్య చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. గోవాడ కుటుంబ సభ్యులు పార్టీలోని సీనియర్ కార్యకర్తలు, నాయకులను గుర్తించి వారికి నూతన వస్త్రాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గంజి రవీంద్రనాథ్, అలుగూరి



రాజశేఖర్, గోవాడ విజయ్, గోవాడ రవి, దమయంతి, చింతా వెంకటేశ్వరరావు, యేద్లూరి చిరంజీవి, తిరుమల శెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి29,(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెనాలి పట్టణంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు,మహిళా నాయకురాళ్లు



పసుపు జెండాలు చేతబట్టి తమ నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఐతనగర్ 1,2, 39, 40 వార్డులలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి పార్టీ వ్యవస్థకులు నందమూరి తారక రామారావుకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు (బాబు) రైతు నాయకులు ఈదర పూర్ణ చంద్,తెలుగుదేశం నాయకుడు కన్నెగంటి మురళీకృష్ణ,ఆవుల చక్రవర్తి, 1,2, 39 అధ్యక్షులు వేమూరి గౌతమ్, జెట్టి శ్రీనాథ్,రాజేష్, ఈదర బుచ్చిబాబు, కాకుమాను సత్యనారాయణ, పోపూరి రామమోహనరావు, జొన్నకూటి సుదామాధవి, కన్నెగంటి శివ,హర్ష, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని మిఠాయిలు పంచుకుని, ఆనందోత్సాహాలతో జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని 19 వార్డులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు సయ్యద్ షావుల్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కారణజన్ముడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్ సారథ్యంలో పార్టీ అభివృద్ధి పదంలోకి దూసుకెళ్తుందని,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలసంక్షేమం తెలుగు ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతూ ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 19వవార్డు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖకు తలమానికం,యువతకు ఆదర్శం ఉమేష్ చంద్ర సాహసం : తెనాలి డిఎస్పీ జనార్ధనరావు

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి29,(ప్రభాతవార్త):** దివంగత ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర విధి నిర్వహణలో చూపిన అంకితభావం ధైర్య సాహసాలు పోలీస్ శాఖకు తలమానికమని ఆయన సాహసం యువతకు ఆదర్శమని తెనాలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి. జనార్ధన రావు పేర్కొన్నారు. శనివారం దివంగత కదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి సందర్భంగా పట్టణంలోని చెంచుపేట లో ఉన్న ఉమేష్ చంద్ర కాంస్య విగ్రహం వద్ద తెనాలి సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఉమేష్ చంద్ర కుటుంబసభ్యులతో కలిసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. విధి నిర్వహణలో అంకితభావం ధైర్య సాహసాలకు మారుపేరుగా నిలిచిన దివంగత ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 1966 మార్చి 29వ తేదీన ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తెనాలి సమీపంలో పెదపూడి గ్రామంలో జన్మించారు. పోలీస్ శాఖ పై మక్కువతో 1991 వ సంవత్సరంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐపీఎస్ కి ఎంపికయ్యారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూ విధి నిర్వహణలో మావోయిస్టుల కాల్పులకు బలయ్యారు. 33 ఏళ్ల చిన్న వయస్సులోనే ప్రాణ త్యాగం చేసిన ఆయన సేవలను స్మరిస్తూ ఆదివారం పట్టణంలో ఉమేష్ చంద్ర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని దివంగత చదలవాడ ఉమేష్ చంద్ర కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.



# దళితులను దూషించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

## -ఎంఆర్పిఎస్,దళిత సంఘాల ధర్నా

**తెనాలి రూరల్, మార్చి29,(ప్రభాతవార్త):** రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో ఎమ్మార్పిఎస్,దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.వివరాలలోకెళ్తే ఖాజీపేటకు చెందిన చల్లా నాగరాజు కొలకలూరు గ్రామ దళితులను దూషిస్తూ ఫేస్ బుక్ లో అసభ్యకరంగా మాట్లాడారు.ఆగ్రహించిన దళితులు చలో కొలకలూరు



పిలుపునిచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు భారీగానే మోహరించారు.అక్కడికి చేరుకున్న ఎమ్మార్పిఎస్, దళిత సంఘాలు అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ,కూచిపూడి సత్యం,న్యాయవాది సుద్దపల్లి మురళీధర్ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బహిరంగంగా దళిత జాతికి క్షమాపణలు చెప్పి నిందితుడుపై చర్యలు తీసుకుని రిమాండ్ పంపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళిత సంఘాల నాయకులు అశోక్,అక్కిదాసు కిరణ్,న్యాయవాది బేతాల ప్రభాకర్ మాట్లాడుతూ ఆ వీడియో చూస్తుంటే కోపాన్ని ఆపుకోలేకపోతున్నామని అయిన చట్టాన్ని చేతుల్లోకి తీసుకమని పోలీసులపై నమ్మకం ఉందని సూచించారు.నిందితుడుతో పాటు,వాళ్ళు అమ్మని,వీడియో తీసిన వారిని కూడా ఎఫ్ఐఆర్లో ముద్దాయిలుగా చేర్చాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కొండమూది బోస్ బాబు,వేమూరి సుధీర్,ఉన్నం జాను బాబు,మల్లవరపు బాబీ,చిలువూరు నాగరాజు,కిన్నెర నాగరాజు,తమనం భూషణం,అత్తోట చంటి,అత్తోట శరత్, మేకల సురేష్,అన్ని పార్టీల దళితులు పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘ సేవకురాలు డోగిపర్తి శైలజ జన్మదిన వేడుకలు

**తెనాలి రూరల్, మార్చి29,(ప్రభాతవార్త):** రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో ఆల్ గ్రీన్ ఫీల్డ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు,ప్రముఖ సంఘసేవకురాలు, డోగివర్తి శైలజ జన్మదిన వేడుకలు దళితవాడలోని ట్యూషన్ విద్యార్థుల మధ్య శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఏబిఎం చర్చి పాస్టర్ నన్నేపాగా సురేష్ ప్రార్థన చేసి కేక్ కట్ చేశారు.అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా పాస్టర్ సురేష్ మాట్లాడుతూ, శైలజ సమాజసేవలో ముందుంటూ,పేదలకు ఎలాంటి కష్టమొచ్చినా తానున్నానంటూ వారికి అండదండలుగా నిలవటమే కాకుండా,కరోనా సమయంలో కూడా,గ్రామానికి ఎనలేని సేవ చేశారని గుర్తుచేశారు.ఆల్ గ్రీన్ ఫీల్డ్ సభ్యులు సుద్దపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ,పేద విద్యార్థులకు గ్రామంలో ఉచిత ట్యూషన్ నిర్వహించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సుద్దపల్లి అనూష,సొపాటి మాధవి, మంచికలపూడి రాఘవ,మంచికలపూడి నిఖిల్,కొండూరు రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# పాలకమండలి సమావేశంలో సెర్చ్ కమిటీపై చర్చ!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త:** ఏఎన్యు పాలకమండలి సమావేశం సుదీర్ఘకాలం తర్వాత సోమవారం భేటీకానుంది. మధ్యాహ్నం 3.గంలకు కమిటీ హాల్లో ఆఫ్లైన్లో జరుగనుంది. అనివార్య కారణాల వల్ల రాలేనివారికి వర్చువల్ లింక్ సౌకర్యం కూడా కల్పించనున్నారు. వీసి గంగాధరరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఏఎన్యు వార్షిక బడ్జెట్కు ఆమోదం తెలుపనున్నారు. వర్సిటీకి ప్రభుత్వం కేటాయించే బ్లాక్గ్రాంట్పై చర్చజరుగనుంది. అలాగే ఈ మధ్యకాలంలో వైరల్గా మారిన ఏఎన్యు ఇంజనీరింగ్ కళాశాలకు ఉన్న వైఎస్.రాజశేఖర్ రెడ్డి పేరు మార్పు అంశం కూడా ఉన్నట్లు తెలిసింది. వర్సిటీకి వీసిగా నియమితులైన ఆచార్య ఎస్.వి.సత్యన్నారాయణ రాజు బాధ్యతలు తీసుకోకపోవడంతో నూతన వీసిని నియమిస్తారా లేక సంబంధిత సెర్చ్ కమిటీపై చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి. పాలకమండలి చేసే పలు ప్రతిపాదనల్లో అధ్యాపక పోస్టుల వివరాలు, బ్యాక్లాగ్ పోస్టులపై సమీక్షించనున్నారు.

# కొల్లిపర మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా 44వ తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్లిపర, మార్చి 29,ప్రభాతవార్త:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం దృష్టితో ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి ప్రజల సంక్షేమాన్ని నెరవేర్చారని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు.కొల్లిపర మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీపతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎన్నికల చిహ్నంగా సైకిల్ పొంది అధికారంలోకి 9 నెలల్లోనే వచ్చారని చెప్పారు.తెలుగుదేశం పార్టీ పాలన అంటేనే ప్రజల సంక్షేమమని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలతోనే ప్రజల సంక్షేమాన్ని కొనసాగించడం అభినందనీయమని ఆయన తెలిపారు.ఏటా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం రోజును ఒక పండుగలా జరుపుకోవడం విశేషమన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కొనసాగుతున్న కార్యకర్తలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సత్కరించడం ప్రశంసనీయమని తెలిపారు.రెండు రూపాయల కిలో బియ్యం,పెన్షన్ల మంజూరు,గృహ నిర్మాణ సదుపాయం వంటి పథకాలను ఎన్టీరామారావు ప్రవేశపెట్టి ప్రణాళికా బద్ధంగా అమలు చేశారని సాంబిరెడ్డి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,నాయకులు గుడిబండి గోవర్ధన్ రెడ్డి,కంచర్ల అమృతరాజు,భీమవరపు లంక కోటిరెడ్డి,ఆరిమండ వెంకట రెడ్డి,బొంతు చంద్రిక, నక్కా సంసోన్,షేక్ రఫీ,కొల్లిపర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్లూరు, మార్చి 29, (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బొద్దులూరి పాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంతగాని రేవంత్కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుర్ర సత్యనారాయణ, గొరికపూడి ప్రసాద్, దావులూరు ఏడుకొండలు, మేడికొండ అనిల్కుమార్, బిజెపి నాయకులు గోగినేని చంద్రశేఖరరావు, బొద్దులూరి పాడు గ్రామ మాజీ సర్పంచ్ రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన

వట్టిచెరుకూరు, మార్చి 29, ప్రభాతవార: ప్రతిపాడు నియోజకవర్గం లోని గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ నేతలు



ఘనంగా నిర్వహించారు. ప్రారంభంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాదు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, టిడిపి నగర కార్యదర్శి నిస్సంకర్ రావు అమర్నాథ్ మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రూ.2 కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారని, ప్రత్యేకంగా మహిళల కోసం పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారని వివరించారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని, డ్వాక్రా మహిళల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం తెలుగు రాష్ట్రానికే కాదు యావత్ దేశానికి గర్వకారణమని వివరించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వైసిపి పాలనను విమర్శించారు. మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజనీతిని గమనించవచ్చుని, ప్రతి అవరోధాన్ని ఒక అవకాశంగా మార్చుకొని అడుగులు ముందుకు వేయడం వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. 1982 పార్టీ స్థాపన నుండి 83 టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో తెలుగు ఖ్యాతిని విశ్వానికి పరిచయం చేయడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. రాష్ట్రంలో 1983 లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క కలం పోటుతో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉగ్గిరాల పూర్ణ, కుర్ర సిరియాలు, పరగటి శ్రీను, నాగస్వామి, అంకిరెడ్డి కిట్టయ్య,16వ డివిజన్ టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కిట్స్లో నేటి నుండి యువ 2కె26 ప్రారంభం

**వట్టిచెరుకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని విజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుండి కిట్స్ యువ 2కె26 కార్యక్రమం ప్రారంభమవుతుందని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఏడాది కిట్స్ యువ 2కె26 కు సంబంధించిన కార్యక్రమాలు ఈ నెల 30, 31, ఏప్రిల్ 1తేదీలలో మూడు రోజులపాటు కళాశాల ప్రాంగణంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మూడు రోజులు పాటు విద్యార్థుల ప్రతిభ వికాసానికి వేదికగా నిలిచేలా విభిన్న రంగాలలో కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సాంకేతిక, క్రీడలు, కల్చరల్ కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకునేలా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి షెడ్యూలు, ఈవెంట్ వివరాలు, పేర్లు నమోదు, బహుమతుల సమాచారం సమగ్రంగా పొందుపరిచినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకుని విజేతలుగా నిలవాలని సూచించారు. అందరి సమిష్టి కృషితో కిట్స్ యువ 2కె26 ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకాడమిక్ డైరెక్టర్ కె.హరిబాబు, వివిధ శాఖల హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ విద్యుత్తు సదుపాయం

## -డి.ఈ. అశోక్ కుమార్

**తెనాలి టౌన్,మార్చి29,(ప్రభాతవార్త):** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం కింద ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఏపీసిపిడిసిఎల్ తెనాలి డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీకి తోడుగా మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుందని ఈ పథకం అమలులో భాగంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తదుపరి పనులను యుద్ధ ప్రాతిపదికన వేగంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ మేరకు తెనాలి 3 సెక్షన్ పరిధిలోని నేలపాడు గ్రామంలోని సంకరు సువర్ణ బాబు అనే వినియోగదారుని ఇంటికి ఉచిత సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఏపీ సిపిడిసిఎల్ గ్రిడ్ కు అనుసంధానం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సిహెచ్. రమేష్,తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ,తెనాలి టౌన్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. అశోక్ కుమార్,అసిస్టెంట్ ఇంజనీర్ సుధీర్, ప్రత్యక్షంగా పాల్గొని వినియోగదారుని ఇంటివద్ద ఏర్పాటు చేసిన సోలార్ పరికరాల నాణ్యతను పరిశీలించి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు.



# ఘనంగా మట్టల ఆదివారం ర్యాలీ

**వట్టిచెరుకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని మేజర్ పంచాయితీ గ్రామం ముట్లూరు బెరాక చర్చి ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం ర్యాలీని ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు సిలువకు అప్పగించే ముందు ఆదివారం జెరూసలెంకు ప్రవేశం చిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ మండలంలోని అన్ని చర్చిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈత మట్టలను పువ్వులతో అలంకరించి హోసన్న జయం, రాజుల రాజుకే జయం, క్రీస్తు రాజుకే జయం అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధులలో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ కె. ఇమ్మానుయేల్, క్రైస్తవ ప్రజలు, చిన్నారులు ఆదివారం మండల పరిధిలో హుషారుగా మట్టలతో ర్యాలీలు నిర్వహించారు. ఆర్సిఎం, సిఎస్ఐ, ఎల్ఈఎఫ్, పెంతుకోస్తు, సాల్వేషన్ ఆర్మీ, చర్చ్ ఆఫ్ క్రైస్ట్, బాప్టిస్ట్, లూథరన్, సెంట్రినరీ బాప్టిస్ట్,, షాలేము బాప్టిస్ట్ చర్చిలతో పాటు మండల పరిధిలోని అన్ని క్రైస్తవ దేవాలయాలలో మట్టల ఆదివారపు ఆరాధనలతో పాటు ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీల్లో ఆయా సంఘ కాపరులు పాల్గొని మట్టల ఆదివారం విశిష్టతను తెలియజేశారు.సండే స్కూల్ చిన్నారులు పాల్గొన్నారు.



# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్లూరు, మార్చి 29 (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన కొల్లూరులోని దళితవాడలో ఆలూరి సుందర్రావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన్ప్రసాద్ ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోగంటి శివ వెంకటేశ్వరరావు, రాఘవరావు, కాసరనేని మోహన్, ఆలరి సుంద్రరావు, మున్నంగి విజయ్, మేరకనపల్లి ప్రభాకర్రావు, కొండూరు సురేష్, కనపాల బాబు, ఆది జాంబవ సంగం నాయకులు కొమ్మూరు సుబ్బారావు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర

## -తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్

**గుంటూరు విద్య, మార్చి 29, ప్రభాతవార్త:** ,గుంటూరు తూర్పు నియోజకవర్గం నందలి నెహ్రూ నగర్ కూడలిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ వికాస్ విద్యాసంస్థల అధినేత, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టారు ముఖ్య అతిధి గా హాజ్జరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,టిడిపి పతాకాన్ని ఎగురవేసి,కేక్ కట్ చేసి పార్టీఆవిర్భావ అంశాలపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర అని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం తెలుగు నాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందని అన్నారు. నాలుగు గోడల మధ్యకే పరిమితమైన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరిందన్నారు. టిడిపి పుట్టిన తర్వాత పదిసార్లు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగితే ఆరుసార్లు అధికార పగ్గాలు చేపట్టిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం ఒక్కటేనని పేర్కొన్నారు. తెలుగు నేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ సొంతమని రాజా మాస్టారు అన్నారు. నాలుగు దశాబ్దాల ప్రస్తావాన్ని విజయవంతంగా ముగించుకొని 45వ ఏట పార్టీ అడుగు పెట్టిందన్నారు. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీని తిరుగులేని శక్తిల తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబు, నారా లోకేష్ లకు తెలుగు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఈ సందర్భంగా రాజా మాస్టారు పేర్కొన్నారు.



## భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : పుప్పాల సత్యనారాయణ

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులను మమేకం చేసేందుకు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఏఐటియుసికే దక్కుతుందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి




నాల్గవ మహాసభ జరిగింది. సభలో హనుమంతరావు మాట్లాడుతూ కార్మికులను మమేకం చేసి బ్రిటీష్ పాలనలోనే 44కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి స్వాతంత్ర్య పోరాటంలో సాధించుకున్న 44కార్మిక చట్టాలను బిజెపి నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. రోజుకు 12గంటలు పనిచేయాలని బిజెపి ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకేసి రోజుకు 10గంటలు పనిచేయాలని మంత్రి మండలి తీర్మానం చేయడం అత్యంత సిగ్గుచేటన్నారు. నాలుగు కోడ్‌లను రద్దు చేసి 44కార్మిక చట్టాలను తిరిగి సాధించేంతవరకు కార్మికులందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భవన కార్మిక సంఘం అధ్యక్షుడ పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభిస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిములను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండేళ్ళు అయినా వాటిని ఊసెత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తెలంగాణా ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించేవిధంగా, సహజ మరణం చెందిన కార్మికులకు రూ.5లక్షలు చెల్లించేవిధంగా ఆలోచన చేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ఆయాప్రభుత్వాలపై ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ విధంగా జరిగిన సభకు ఆరేటి రామారావు అధ్యక్షత వహించారు. సభలో కేతినేని అగస్టీన్,వల్లిబోయిన శ్రీనివాసరావు, గుంటూరు ఏడుకొండలు, శివాజీ. గుమ్మడి రోశయ్య, పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యులో ముగిసిన పెడగోగి టోర్నమెంట్




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఆధ్వర్యంలో పెడగోగి టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. జెఎంజె ఇంగ్లీష్ మీడియం స్కూల్, నాగార్జున హైస్కూల్, నిర్మలా హైస్కూల్, సికెజెఆర్‌సి హైస్కూల్, చినకాకాని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఖోఖో విన్నర్స్‌గా జెఎంజె ఇంగ్లీష్ మీడియం స్కూల్, బాస్కెట్ బాల్ విన్నర్స్‌గా నిర్మలా స్కూల్, వాలీబాల్ విన్నర్స్‌గా సికెజెఆర్‌సి హైస్కూల్. కబడ్డీ విన్నర్స్‌గా చినకాకాని హైస్కూల్ విద్యార్థులు పతకాలు గెలుపొందారు. ఈ పోటీలను రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ప్రారంభించగా, డిఇఒ సలీం భాషా, డిఎస్‌డిఓ ఆఫ్రాజ్ ఖాన్‌లు ముగింపు కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని విజేతలను ట్రోఫీలు అందజేశారు. ఎంపిఇడి రెండో ఏడాది విద్యార్థుల నిర్వహించిన ఈ పెడగోగి టోర్నమెంట్‌ను వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పాల్‌కుమార్ పర్యవేక్షించారు. కన్వీనర్‌గా కె.సాయి వ్యవహరించారు. బహుమతుల కార్యక్రమంలో జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ పునీత, అధ్యాపకులు డి.నాగార్జున, శ్రీనివాసరావు, వ్యాయామ విద్య అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌కేర్ రంగంలో విస్తృత అవకాశాలు : డాక్టర్ బట్టు నాగరాజు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త:** ఏఎన్‌యులోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో ఐసిఎస్‌ఎస్‌ఆర్ సహకారంతో జిఎస్‌టి 2.0 హెల్త్‌కేర్ ఎఫర్డబిలిటీ: సోషియో ఎకనమిక్ ఇంపాక్ట్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఆదివారంతో ముగిసింది. ముగింపు సదస్సుకు విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ ఆచార్య బట్టు నాగరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిఎస్‌టి 2.0 లక్ష్యాలు, వాటి అమలు, సామాన్యులకు వాటివల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఈసదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వేగంగా వృద్ధి చెందుతున్న హెల్త్‌కేర్ రంగంలో హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది, ఏపి బార్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్




గొర్రెముచ్చు శాంతకుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 21 ప్రకారం ప్రతీ పౌరుడికి ఆరోగ్యం, జీవనోపాధి వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా రూపుదిద్దుకుందని తెలిపారు. జీఎస్‌టి 2.0 వంటివి మరిన్ని సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్‌టి ఆరోగ్య భీమా రంగం, ప్రీమియాలు, క్లెయిమ్స్, కవరేజి, జీఎస్‌డి అనుసరణ, డిజిటల్ పరిపాలన, ఆరోగ్య సంస్థలు అనే అంశాలపై జరిగిన చర్చకు విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. విజయవాడకు చెంది సీఏ ఎస్.రామకృష్ణ, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ టిఅండ్ డి జోనల్ హెడ్ కమడా చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది ఆర్.రమాకాంత్, సంధ్యా గ్రూప్ ఆఫ్ ఐ హాస్పటల్స్ డైరెక్టర్ డాక్టర్ భార్గవరామ్ మునగపాటి, ఏఎన్‌యు డాక్టర్ అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్.ఉదయకుమార్, తక్షశిల ఐఏఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ బిఎన్‌ఎస్ దుర్గాప్రసాద్, విభాగం అధ్యాపకులు డాక్టర్ చుండి ప్రసాద్, డాక్టర్ దేవిడ్‌రాజు, డాక్టర్ సాధిక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి సర్టిఫికెట్లు ప్రదానంచేశారు.

## భక్తి శ్రద్ధలతో పామ్ సండే

**గుంటూరు విద్య మార్చి 29 ప్రభాతవార్త :** భక్తిశ్రద్ధలతో దళిత క్రైస్తవులు పామ్ సండేను జరుపుకున్నారనీ స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. మట్టల ఆదివారముగా పిలుచుకునే రోజుకు ఒక ప్రత్యేకమైన ప్రశస్తత క్రైస్తవంలో ఉందనీ ఆయన వెల్లడించారు. ఆ రోజు ఆదివారం, హోలీ వీక్ లో తొలి రోజు. ఈ లోకంలో యేసుక్రీస్తు తుది ప్రయాణం. ఒలీవల కొండ నుండి బేత్పగే, కిద్రోను, యెరూషలేము వరకు సాగింది. ఆయన గాడిదనెక్కి యెరూషలేము పుర వీధులలో వస్తూ ఉండగా దారి పొడవునా వస్త్రాలను పంచారు. వేలాదిగా జనం తమ చేతులలో ఉన్న ఖర్జూర మట్టలను ఊపుతూ యేసును స్వాగతించారు. ఖర్జూర మట్టలు విజయానికి, త్యాగా నికి సాదృశ్యం. అందుకే ఈ ఆదివారాన్ని ఖిమట్టల ఆది వారంఖి అని అంటారు.క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం మట్టల ఆదివారం నాడు ఖర్జూరపు మట్టలు, ఒలీవ కొమ్మలు పట్టుకొని క్రీస్తు విజయోత్సవ ప్రవేశాన్ని ఆచరించడం 4వ శతాబ్దం నుండి మొదలైంది. 5, 6 శతాబ్దాలలో దీని ప్రాధాన్యత పశ్చిమ దేశాలకు విస్తరించింది. ఆ తర్వాత మధ్యయుగంలో ఖర్జూరపు మట్టలతో సిలువ ఆకారాలను తయారు చేసి వాటిలో ఊరేగింపుగా వెళ్ళేవారు. ప్రస్తుతం ఈ ఖిపామ్ సండేఖిను ప్రపంచ క్రైస్తవులంతా ఆచరిస్తున్నారు. యేసు క్రీస్తు గాడిదనెక్కి రావడంలో ఎంతో అంతర్యం ఉంది. గుర్రం యుద్ధానికి, రాజ్యాక్రమణకు సూచిక ఐతే... గాడిద శాంతికి, సమాధానాలకు సూచిక. యేసు వస్తూ ఉంటే అక్కడ వేచియున్న ప్రజలు ఖిహోసన్నాఖి అంటూ కేకలు వేస్తూ, ఆయనను వెంబడించారు. హోసన్నాఖి అంటే దయచేసి మమ్ములను రక్షించు అని అర్థం. గ్రీకులు, రోమన్ల కాలంలో ఆటలలో విజయం సాధించిన వారిని ఖర్జూర, ఒలీవ మొక్క లతో సన్మానించేవారు. యేసు క్రీస్తు సిలువలో మరణించి తిరిగి లేచుటకు, మరణం మీద విజయాన్ని సాధించుటకు ప్రతీకగా ప్రజలు ఖర్జూర కొమ్మలను పట్టుకొని పట్టణ వీధుల్లో పయనించడం సంప్ర దాయంగా మారింది. యెరూషలేము పట్టణంలోకి ప్రవేశించడానికి ఎని మిది ద్వారాలు ఉన్నాయి. యేసు తూర్పు ద్వారం లేదా గోల్డెన్ గేటు ద్వారా యెరూషలేంలోకి ప్రవేశించాడు. యేసు తన ద్వితీయ రాకడలో ఈ ద్వారం నుండే వస్తాడని క్రైస్తవుల విశ్వాసం అని ఏసు బబు మాదిగ పేర్కొన్నారు

## రంగస్థల కళాకారులకు పురస్కారాలు

**గుంటూరు కల్చరల్,మార్చి 29,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై పద్మశ్రీ అవార్డు గ్రహీత మాగంటి మురళీమోహన్ ద్వితీయ నాటకోత్సవాలు మూడురోజులపాటు గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి 19వ వార్షికోత్సవాలు వై.కె.నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ 9వ వార్షికోత్సవాల సందర్భంగా రెండు సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ఆదివారం ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా జరిగిన రంగ స్థల పురస్కార సభలో చైర్మన్ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మన్నవ మోహన్‌కృష్ణ,వైస్ చైర్మన్ ఇండియా రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్య నిలయం పి.రామచంద్రరాజు,రచయిత టి.వి.సినీనటులు యు.సుబ్బరాయశర్మ,అధ్యక్షులు యడ్లపాడు వేదిక డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు,ఆలయ పాలకమండలి సహాయ కార్యదర్శులు పూటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.ప్రపంచ



రంగస్థల దినోత్సవం సందర్భంగా పురస్కార గ్రహీతలు గురజాడ పురస్కారం చెరుకూరి సాంబశివరావుకు,బళ్ళారి రాఘవ పురస్కారం భుజంగరావు పోలవరపు,సీ.ఎస్.ఆర్.పురస్కారం నడింపల్లి హనుమంతరావుకు, గరికపాటి రాజారావు పురస్కారం కె.వి.సుబ్బారాయుడుకు పి.గోవిందరావు పురస్కారం లావు అనిల్ చౌదరి,రఘురామయ్య పురస్కారం నరాలశెట్టి రవికుమార్‌కు వై.కె.నాగేశ్వరరావు పురస్కారం సంజయ్ కిషోర్‌కు,జామున రాయులు పురస్కారం సురభి లలితకు,జంధ్యాల పురస్కారం మద్దకూరి రవీంద్రకు అతిధులు అందజేసి ఘనంగా సత్కరించారు.అతిధులు బొప్పన నరసింహారావు,కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.ముఖ్యఅతిధి మాట్లాడుతూ బొప్పన నరసింహారావు,కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్ కళారంగానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు,యువ కళావాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ, భాగిశాస్త్రి,సయ్యద్ జానీభాషా, డి.తిరుమలేశ్వరరావు ,జి.మల్లికార్జునరావు లు పాల్గొని కళాకారులను అతిధులను ఘనంగా సత్కరించారు.సభానంతరం మల్లేశ్వరీ ఆర్ట్స్ హైదరాబాద్ వారి కీ.శే. పి.భవాని ప్రసాద్ రచించి, పొలిమెట్ల సుబ్బారావు దర్శకత్వం వహించిన నువ్వో సగం నేనో సంగం నాటిక చక్కటి ఇతివృత్తంతో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలనే ఆశయం అనే అంశంపై ప్రదర్శితమైంది

## పరవశింప చేసిన జయంత్ వేణుగాన కచేరి

**గుంటూరు కల్చరల్,మార్చి 29,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురం లోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం,శ్రీ త్యాగరాజస్వామి కళావేదికగా ఈశ్వరవరప్రసాద్ పరిషత్తు ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మోదుగుల




రవికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వేణుగాన కచేరి జరిగింది.చెన్నై కళాకారులు జే.ఎ.జయంత్ వేణువుపై శ్రీత్యాగరాజ మరియు అనేక వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు.వీరికి మృదంగంపై కుంభకోణం స్వామినాధన్,చెన్నై,ఘటంపై ఎస్.కృష్ణ,చెన్నై చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత ఆత్మీయ అతిధి డాక్టర్ జె.ఎన్.ఎస్. ఎల్.నరసింహారావు,సంస్థ వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. మోదుగుల రవికృష్ణ కళాకారులను, అతిధిని ఘనంగా సత్కరించారు.

## అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రాల జాతీయ కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన కోనూరు సతీష్ శర్మ

**గుంటూరు విద్య,మార్చి 29, ప్రభాతవార్త :** అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రాల కమిటీ ఎన్నికలు ఆదివారం తిరుపతి సత్రం ప్రాంగణంలో ఎన్నికల అధికారుల సమక్షంలో జరిగాయి. ఈ కార్యవర్గానికి 5 ఏళ్లకు ఒక సారి ఎన్నికలు జరుగుతాయి. నూతనంగా ఎన్నికైన కమిటీ



2031 వరకూ విధులలో ఉంటుంది,మొత్తం కమిటీ లో 21 మంది సభ్యులు ఉంటారు .21 మంది నామినేషన్లు వేశారు.ఎన్నికల అధికారులు 21 మంది సభ్యులు ఎన్నికైనట్లు ప్రకటించారు.ప్రస్తుతం సత్రం భారతదేశంలో 16 చోట్ల సత్రాలను నిర్మించి,బ్రాహ్మణులకు, బ్రాహ్మణేతరులకు నిత్యాన్నదానం నిర్వహిస్తూ,అధునాతన సౌకర్యాలతో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎన్ ఆర్ శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ నవులూరు వేణుగోపాల్ మీడియా కు తెలిపారు.

## దంతాల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

**గుంటూరు కల్చరల్,మార్చి 29,ప్రభాతవార్త :** దంత ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో డాక్టర్ టి.హర్షవర్ధన్ అన్నారు.దంతాలు ఆరోగ్యంగా ఉంటే అనేక ఇతర అనారోగ్య సమస్యలు దరిచేరవని దంతాలు సరిగ్గా లేక ఆహారం బాగా నమిలి తినలేకుంటే అజీర్ణం,మలబద్ధకం లాంటి సమస్యలు వస్తాయన్నారు. ఎంతోకాలంగా నగరంలో శ్రీదుర్గ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ద్వారా విశేష సేవలందిస్తున్న డాక్టర్ హర్షవర్ధన్ ను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఆరోగ్యసభకు టి.వి.సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా,విశ్రాంత అధ్యాపకులు ఆర్.రామచంద్రరావు,విశ్రాంత ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ ఆర్.ఫణికుమార్,అవగాహన సంస్థ సభ్యులు జి.వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొని ప్రసగించారు.

## వాడవాడలా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** తెలుగుదేశం(టీడీపి)పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల, పట్టణ పరిధిలో వాడవాడలా, వీధి వీధిన ఘనంగా జరిగాయి. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించడం, భారీ కేక్‌లు కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేసి ఎనిమిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారన్నారు. క్రమశిక్షణకు మారు పేరు టిడిపి అని చెప్పారు. టిడిపి 44ఏళ్ళ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను చూసిందన్నారు. టిడిపి ఉన్నటువంటి కార్యకర్తలు



అంకితభావంతో పని చేసేవారని చెప్పారు. టీడీపి ఆవిర్భావం జరిగాక తెలుగుజాతి ఆత్మగౌరం విశ్వవ్యాప్తం అయిందన్నారు. టిడిపి ఆవిర్భావం కాకముందు ప్రజలు ఎన్నో ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొన్నార న్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక బడుగులకు, మహిళలకు పాలనా పగ్గాలు ఇవ్వడం జరిగిందన్నారు. నిరుపేదలకు ఆనందంగా జీవించే హక్కు కూడా టిడిపి ఆవిర్భావం నుంచే వచ్చిందన్నారు. 44ఏళ్ళ తెలుగు ప్రజల జీవన ప్రవంతిలో భాగమైన టిడిపి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, లక్ష్మీనారాయణచౌదరి, ఆరె ప్రసాద్, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్,మగ్బుల్‌బేగ్ తదితరులున్నారు.

**పాత పొన్నూరులో.....**

పాత పొన్నూరులో జరిగిన టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం గురించి ప్రసంగించారు. పార్టీ ఏ విధంగా ఆవిర్భావం జరిగింది. అధికారంలోకి ఏ విధంగా వచ్చింది వచ్చిన తర్వాత సాధించిన విజయాల గురించి వివరించారు. కార్యక్రమంలో బండారుపల్లి శ్రీనివాసరావు,దాసరి విజయకుమార్, ఆకురాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



**తెలగపాలెంలో.......**

తెలగపాలెంలో టిడిపి యూత్ అధ్యక్షుడు తోట ప్రసాద్ నేతృత్వంలో టిడిపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీని జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరాయో ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నిడుబ్రోలులో......**

టిడిపి నిడుబ్రోలు పట్టణ అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్‌కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి టిడిపి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ ఏదైనా ఉందంటే అది టిడిపి మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దు సోంబాబు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం పనిచేస్తున్న ఘనత భాజపాదే : డాక్టర్ కల్లగంటి నాగార్జున

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** దేశ రక్షణ, దేశ సమైక్యత కోసం విశ్వాసంతో పనిచేస్తున్న ఘనత భారతీయ జనతాపార్టీకే దక్కుతుందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్ కల్లగంటి నాగార్జున అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన బిజెపి ప్ర శిక్షణ కార్యక్రమంలో ఆయన





మాట్లాడారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం పాడుపడుతూ దేశానికి రక్షణ కవచంగా పనిచేస్తున్న ప్రభుత్వం కూడా బిజెపి ప్రభుత్వమేనన్నారు. అన్నీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. అన్నీ రంగాలలో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడికే దక్కుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న భారత దేశానికి నరేంద్రమోడి తీసుకొచ్చిన సంస్కరణలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గత బిజెపి హయాంలో, నేటి బిజెపి హయాయంలో మాత్రమే దేశం అన్ని విధాలుగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి తన కంటూ ఒక ప్రత్యేకతను సాధించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు, నాయకులు దేశాభివృద్ధికి, పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన విషయాల గురించి పలువురు వక్తలు వివరించారు. సైద్ధాంతిక పునాది అనే అంశంపై డాక్టర్ కల్లగంటి నాగార్జున ప్రసంగించారు. మరో నాయకుడు ఫిరోజ్‌ఖాన్ సోషల్ మీడియా,సరళయాప్, నమో యాప్‌ల గురించి వివరించారు. డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ చరిత్ర, వికాసం అనే అంశంపై ప్రసంగించారు.జంధ్యాల రామలింగశాస్త్రి కార్య పద్ధతి, వరికూటి వీర సుధాకరరావు ప్రభుత్వ విజయాలు,పథకాల అమలు, తుల్లిమిల్లి రామకృష్ణయాదవ్ కార్యవిస్తరణ, బూత్ మానేజిమెంట్ అనే విషయాలపై ప్రసంగించారు. కొర్రా శ్రీను నాయక్ మన్‌కీ బాత్, చేరువ, జనతా వారధి, మన ఊరు-మన జెండా అనే అంశాలపై కార్యకర్తలకు, నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరాశరం రంగవల్లి, కలపాల విజయలక్ష్మి, కలపాల శ్రీనివాసరావు, గోవాద వెంకటకృష్ణారావు,పాతూరి సోమేశ్వరరావు, గురుబాలు, పూలసుబ్రహ్మణ్యం, ఆరె వెంకట్రావు, గండు శ్రీనివాసరావు,తదితరులున్నారు.

## సామాజిక ఐక్యతే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

### -ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ వ్యవస్థా ప్రముఖ్ కొత్తమాసు రవి

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** దేశభక్తి, సాంస్కృతిక పునరుజ్జీవనం, సామాజిక ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఆర్‌ఎస్‌ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) పని చేస్తుందని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ వ్యవస్థా ప్రముఖ్ కొత్తమాసు రవి అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వర్ణపురి పట్టణంలో కవాతు, పాదయాత్ర తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తమాసు రవి మాట్లాడుతూ 1925లో నాగపూర్‌లో డాక్టర్ కె.బి.హెడ్గేవార్ చేతుల మీదుగా స్థాపించబడిందన్నారు. వందేళ్ళ ప్రస్థానంలో ఆర్‌ఎస్‌ఎస్ ఎంతో దేశానికి సేవ చేసిందన్నారు. సమైక్యత, సమగ్రత కోసం విశేషంగా కృషి చేసిందన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా స్వయం సేవకులు భారీ కవాతులు, పాదయాత్రలు, సంపర్క్ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యా, ఆరోగ్యం, ఆపద సమయాల్లో సేవ, జాతీయ నిర్మాణంలో ఆర్‌ఎస్‌ఎస్ చేసిన కృషిని వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ పొన్నూరు ఖండ్ కార్యవాహ్ గుంటకల శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 విజయదశమి నుంచి మొదలై. ఏడాదిపాటు ఈ శతాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక స్మారక నాణేలను కోల్‌కత్తా మింట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చన్నారు. ఈ నాణేలను ప్రధానమంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందన్నారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలం వద్ద నుంచి ప్రారంభమైన కవాతు, పాదయాత్ర గాంధీ బొమ్మ సెంటర్, తోటమ్మతల్లి దేవస్థానం, కూరగాయల మార్కెట్, ఐలాండ్ సెంటర్ మీదుగా ఎస్పీపీపీ రోడ్డు, కసుకర్రు రోడ్డు గుండా సాగి తిరిగి భావనారాయణస్వామి దేవాలయం వరకు సాగింది. అనంతరం దేవాలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో యామా కృష్ణ, సిహెచ్‌ఎల్‌ఎన్ ప్రభాకర్, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, యామా రాము తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలకు ఏర్పాట్లు చేశారు.



## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

### -ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు షేక్ గులాం రసూల్

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ప్రత్తిపాడు పరిశీలకుడు షేక్ గులాం రసూల్ పిలుపు



నిచ్చారు. గులాం రసూల్ చీరాల వెళ్ళి వస్తూ స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైకాపాను అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సిద్దంగా ఉండాలన్నారు. రసూల్‌ను కలిసినవారిలో బోయిన శివనాగరాజు, గేరా సుబ్బయ్య, షేక్ నాజర్ పలువురు నాయకులున్నారు.

## భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** యేసుక్రీస్తు యెరూషలేము నగరంలోకి విజయవంతంగా ప్రవేశించిన జ్ఞాపకార్థం జరుపుకునే పవిత్రమైన క్రైస్తవ పండుగను మట్టల ఆదివారం అంటారని మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. మట్టల ఆదివారం సందర్భంగా రూత్‌రాణి వైకాపా



రాష్ట్రస్థాయి నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోదుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు గాడిదపై యెరూషలేములోకి ప్రవేశించినప్పుడు ప్రజలు తమ వస్త్రాలను, ఖర్జూరపు కొమ్మలను(మట్టలను) దారిలో పరచి హోసన్నా అని జయజయధ్వానాలు చేస్తూ స్వాగతం పలికారన్నారు. ఈ రోజు క్రీస్తు రాజరికాన్ని, వినయాన్ని, సిలువ మరణం ద్వారా పొందబోయే రక్షణను సూచిస్తుందన్నారు. గుడ్ ఫ్రైడేకి ముందు ఆదివారమే మట్టల ఆదివారం అని కూడా అంటారన్నారు. ఈ కార్యక్రమంలో డక్కుమళ్ళ రవి, మహిళా నాయకులు తదితరులున్నారు.

## ట్రినిటీ గురు మండలంలో మట్టలాదివారం ప్రార్థనలు

**గుంటూరు విద్య మార్చి 29, ప్రభాతవార్త :** కుగ్లర్ హాస్పిటల్ కాంపౌండ్ లో ఉన్న ట్రినిటీ గురు మండలంలో మట్టల ఆదివారం పరిశుద్ధ ఆరాధనలు ఘనంగా జరిగాయి. 2000 సంవత్సరాల క్రితం ఏసుప్రభు రానున్న రారాజుగా ఎరుషలేము లోనికి జయముగా ప్రవేశించారు. గాడిద ఎక్కి వెళ్లారు. అనగా యుద్ధమునకు కాదు. సమాధానము కోరుచూ స్థాపించడానికి రాజుగా వెళ్లాడు ఆ సందర్భం జ్ఞాపకం చేసుకొని ఈ సంవత్సరం ట్రినిటీ లూథరన్ సంఘ సభ్యులు ఓల్డ్ క్లబ్ రోడ్డు, రామిరెడ్డి తోట, గుంటూరు వారి తోట, మంగళ మందిరం, కొత్తపేట శివాలయం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఈత మట్టలను చేత భూమి ఊరేగింపుగా తిరిగి సువార్త ప్రకటనలు చేశారు. పాటలు పాడి, ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనేకమంది బాప్తిస్మములు నిర్ధారణలు పొందడం జరిగింది. రెవరెండ్ ప్రొఫెసర్ వి జాన్ ప్రదీప్ కుమార్ దైవ వాక్యం బోధించారు. బి గ్రేస్ సుదర్శనం భీమరాజు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు స్థానిక సంఘ కాపరులు రెవరెండ్ జొన్నలగడ్డ దైవాశీర్వాదం , రెవరెండ్ పి రమేష్ లు ప్రజల కొరకు ప్రార్థనలు చేశారు. బత్తుల లెనిన్, బి గ్రేస్ సుదర్శనం భీమరాజు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు



